శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

నారా చంద్రబాబునాయుడుకి
మా ప్రాంత ప్రజానీకం అజన్మాంతం రుణపడి ఉంటాం
- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

నెల్లూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త -వైద్యం నెల్లూరు జిల్లా ప్రజలకు తాను వెన్నంటి ఉంటానంటూ ఆవేదనను గుర్తించి.. కలువాయి, రాపూరు, సైదాపురం, మండలాలను యధావిధిగా నెల్లూరు జిల్లాలోనే కొనసాగిస్తూ.. నిరుద్యోగ యువతకు భరోసాగా.. కృష్ణపట్నం పోర్టు, పారిశ్రామికవాడల పరిధిలోని చిల్లకూరు, గూడూరు, కోట మండలాలను కూడా నెల్లూరు జిల్లాలో విలీనం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నేటి మంత్రివ్గ సమావేశం ద్వారా ఆమోదించడం చారిత్రాత్మక నిర్ణయం. నెల్లూరు జిల్లా ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే ఈ చారిత్రాత్మక నిర్ణయం చేసిన మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి మా ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలియజేశారు.

కండలేరులో 60.840 టీయంసీల నీటిమట్టం



రాపూరు, డిసెంబరు 29, ప్రభాతవార్త మండలంలోని కండలేరు జళాశయంలో సోమవారం ఉదయానికి 60.840 టీయంసీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఎఇ అనీల్ కుమార్ తెలిపారు.సోమశిల..కండలేరు వరద కాలువ ద్వారా 1600 క్యూసెక్కుల నీరు జళాశయంలోకి వస్తుండగా జళాశయం నుండి హైలెవల్ కెనాల్ ద్వారా 100 క్యూసెక్కులు, లోలెవల్ స్లూయిస్ ద్వారా 50 క్యూసెక్కులు, కండలేరు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 960 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1110 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

ఆనం చొరవతో ఆ మూడు మండలు నెల్లూరులో విలీనం
రెండో వసారి కూడా ఫలించిన ఆనం ప్రయత్నం

సంగం డిసెంబర్ 29 ప్రభాతవార్త కలువాయి, సైదాపురం, రాపూరు మూడు మండలాలు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చొరవతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నెల్లూరులో విలీనం చేశారు. ఆ మూడు మండలాల ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారు. నూతన సంవత్సరం వచ్చే తరుణంలో ఇది శుభావార్త అని ఆక్కడ ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం హయాంలో కూడా ఈ మండలాలు తిరుపతిలో కలపాలని చూస్తే అప్పటి వెంకటగిరి శాసనసభ్యులుగా వున్న ఆనం రామనారాయణరెడ్డి అడ్డుకున్నారు. తిరుపతిలో కలిపితే నీటి యుద్దాలు జరుగుతాయని ఆయన హెచ్చరించారు. అప్పట్లో ఉన్న జిల్లా కలెక్టర్, అధికారులు కూడా పూర్తి స్థాయిలో సర్వే చేసి కలువాయి,సైదాపురం, రాపూరు నెల్లూరులోనే ఉండాలని నివేదిక ఇవ్వడంతో అదికాస్తా అప్పట్లో ఆగి పోయింది. మరలా కూటమి ప్రభుత్వం హయాంలో ఆ మూడు మండలాలు తిరుపతిలో కలపనున్నట్లు గజిట్ నోటిఫికేషన్ ఇవ్వడంతో ఆమూడు మండలాల ప్రజలు ఒక్కసారి ఉలిక్కి పడ్డారు. దేవాదాయశాఖ మంత్రి ఆనంను కలిశారు. రాపూరు నియోజకవర్గం ఉన్నప్పటి నుండి ఆనంకు ఆ ప్రాంతాలు,అక్కడి ప్రజల గురించి ఆయనకు పూర్తి స్థాయిలో అవగాహన ఉంది. ఈ మూడు మండలాల ప్రజల ఆందోళనలను ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొని వెళ్ళడంతోపాటు. ఆయన ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్‌కి, పార్టీ అధ్యక్షులు బీదరవిచంద్రకు కూడా ముందుగానే ఈవిషయాన్ని లిఖిత పూర్వకంగా తెలియజేశారు. అప్పటో సామాజిక మాధ్యమాలలో ఈ లెటర్ విషయం రావడంతో ఆ మూడు మండలాల ప్రజలు కొంత ఊరట చెందారు.

❖ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి నిసితంగా వివరించడంతో. కలువాయి, రాపూరు, సైదాపురం నెల్లూరులోనే ఉంటాయని ప్రస్తుతం ప్రకటించడంతో ఆక్కడ ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారు. సీఎం చంద్రబాబునాయుడుకి, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు చెబుతున్నారు.

నెరవేరనున్న నెల్లూరు జిల్లా వాసుల చిరకాల కోరిక
- భూసేకరణ నివేదికను ప్రభుత్వానికి అందజేసిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల
- ఆమోదించిన కేబినెట్

నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 29, ప్రభాతవార్త నెల్లూరు జిల్లా వాసుల చిరకాల కోరిక అయిన దగదర్తి విమానాశ్రయం ఏర్పాటుకు ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో దగదర్తి విమానాశ్రయం భూసేకరణకు సంబంధించిన సమగ్ర నివేదికను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల రాష్ట్ర ప్రభుత్వానికి అందజేశారు. సోమవారం అమరావతి సచివాలయంలో జిల్లా కలెక్టర్, దగదర్తి విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వపరంగా చేపట్టిన కార్యాచరణ, భూసేకరణ పురోగతి నివేదికను ప్రభుత్వానికి అందజేయగా, సదరు నివేదికను క్యాబినెట్ ఆమోదించింది. దగదర్తి విమానాశ్రయం ఏర్పాటు దిశగా విశేషంగా కృషి చేస్తున్న మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, కావలి శాసనసభ్యులు దివి కృష్ణారెడ్డికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దగదర్తి విమానాశ్రయం ఏర్పాటుతో నెల్లూరు జిల్లా పారిశ్రామికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరిగి జిల్లా సర్వతోముఖాభివృద్ధికి ఇది దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కార వేధికలో అర్జీలు స్వీకరించిన ఇన్‌చార్జ్ మేయర్, కమిషనర్

నెల్లూరు కార్పోరేషన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభ్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాసమస్యల పరిష్కార వేధికలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇన్‌చార్జ్ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, కమీషనర్ వైఒ..నందన్‌లు పాల్గొని అర్జీదారుల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో జరిగిన ఈ కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని ప్రజలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న వాటి పర్షిష్కారానికై ప్రజా సమస్యల పరిష్కార వేధికను సందర్శించాలని సూచించారు. పరిష్కారమయ్యే సమస్యలను నిర్దేశించిన గడువులోపు పూర్తిచేసేందుకు నగరపాలక సంస్థ కమీషనర్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు అందరూ కృషి చేస్తారని వివరించారు. నిర్దేశించిన గడువులోపు అన్ని సస్యలకు పరిష్కారాలను అందించాలని పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సంబందిత విభాగం అధికారులకు మేయర్ సూచించారు. అనంతరం కమీషనర్ మాట్లాడుతూ అర్హులైన లబ్దిదారులందరూ టిడ్కో గృహాల కోసం ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 2025-2026 రెండవ అర్థసంవత్సరమునకు సంబంధించిన ఆస్థిపన్ను, ఖాళీ స్థలం పన్నులు ఈనెల 31వ తేదీ లోపల చెల్లించిన వారికి ఎలాంటి అపరాద రుసుము ఉండబోదని వచ్చే నెల నుంచి చెల్లించేవారికి తప్పనిసరిగా అపరాధ రుసుం విధిస్తామని కమీషనర్ స్పష్టం చేశారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని డిసెంబర్ 31వ తేది లోపల పన్నులను చెల్లించాలని కమీషనర్ సూచించారు. అనధికార లేఔట్లులోని ప్లాట్లు యజమానులు, పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులను అతిక్రమించి నిర్మాణాలు చేపట్టిన భవన యజమానులు ఎల్‌ఆర్ఎస్, బిపిఎస్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, పథకాల ఆవశ్యకతపై అందరికి అవగాహన కల్పించాలని సూచించారు. డ్రైన్‌కాలువలు, రోడ్లుపై బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థలు వేయకుండా ఇంటింటి చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే అందించాలని కమీషనర్ సూచించారు. వీధి శునకాల నియంత్రణలో భాగంగా ప్రతిరోజూ స్పెషల్ డ్రైవ్ ద్వారా అన్ని డివిజన్‌లో శునకాలను పట్టి పాత మున్సిపల్ కార్యాలయంలోని ఏబీసి సెంటర్ ద్వారా శస్త్ర చికిత్సలు చేయిస్తున్నామని తెలిపారు. పోస్టర్ ప్రీ సిటీగా నెల్లురును తీర్చిదిద్దేందుకు ప్రజలంతా సహకరించాలని డివైడర్ల మద్యలోప్లెక్సీలు ఏర్పాటు చేయడాన్ని పూర్తిగా నిషేదించామని కమీషనర్ స్పష్టం చేశారు. ప్రజాసమస్యల పరిష్కారవేధికలో విభాగాల వారీగా అకౌంటొసెక్షన్ 3, టిడ్కోహౌసింగ్ 26, టౌన్‌ప్లానింగ్ 10, రెవెన్యూ 3, ఇంజనీరింగ్ 7, పబ్లిక్‌హెల్త్ 3, ఆప్కాస్ 3, సెన్షన్ 1, మొత్తం 56వినతులను కమీషనర్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమీషణర్ చెన్నడు, ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్‌మోహన్‌రావు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, పట్టణ ప్రణాళికా విభాగం ఇన్‌చార్జ్ సిటీ ప్లానర్ రఘునాథరావు, మేనేజర్ రాజేశ్వరి, అన్ని విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

నిర్ణీత గడువులోపు అర్జీల పరిష్కారం
- డివిజనుల వారీగా రెవెన్యూ క్లినిక్ ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు
- జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు

నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 29, ప్రభాతవార్త సోమవారం కలెక్టర్, కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీధర్‌రెడ్డి, డి.పి.ఓ వసుమతి, డ్వామా పి.డి.గంగా భవాని, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ నాగ శేకర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు, పింఛన్లకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు సవివరంగా వివరించాలన్నారు. ప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను బియాండ్ యస్.యల్.ఏ పోకుండా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లును జిల్లా అధికారులు చేపట్టారు. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా మరియు మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ, ప్రత్యేక క్యూ లైన్లు తదితర ఏర్పాట్లు చేయడంతపాటు షామ్యానలు వేసి నీడను కల్పించారు. సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో నూతనంగా ఫిర్యాదుల స్వీకరణకు డివిజనుల వారీగా రెవెన్యూ క్లినిక్ ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి అర్జీల సప్పర పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

కమాండ్ కంట్రోల్ బయట దివ్యాంగులు వద్ద అర్జీలు స్వీకరించిన కమీషనర్

నెల్లూరు కార్పోరేషన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త : నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికకు నగరానికి చెందిన నలుగురు దివ్యాంగులు దేవరకొండ గోపి, గోళ్ళ హేమలత, మొండి రాములమ్మ, బెల్లంకొండ మరమతలు మూడు చక్రాల బండిలో హాజరయ్యారు. కార్యాలయంలోకి వెళ్ళేందుకు దివ్యాంగులు ఇబ్బంది పడటాన్ని గుర్తించిన కమీషనర్ స్వయంగా ప్రాంగణంలోని వారి వద్దకు వచ్చి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలైన తమకు ఎలాంటి శాశ్వత నివాసం లేదని, అల్లిపురం టిడ్కోగృహాలలో గ్రౌండ్‌ప్లోర్‌లో గ్రుహాలను మంజూరు చేయాలని కమీషనర్‌ను విజ్ఞప్తి చేశారు. అందుకు స్పందించిన కమీషనర్ త్వరలో తప్పనిసరిగా గృహాలను మంజూరు చేయిస్తామని వారికి తెలిపారు. వారికి సంబంధించిన ఆధార్ ఇతర దృవీకరణ పత్రాలను సేకరించమని సిబ్బందిని ఆదేశించారు.

ప్రజాభీష్టం మేరకే జిల్లాల పునర్విభజన
- ఎన్నికల హామీలను నిలబెట్టుకోవడంతో పాటు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన సీఎం చంద్రబాబునాయుడికి ధన్యవాదాలు
- ప్రత్యేకంగా నెల్లూరు జిల్లా ప్రజలు కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటారు
- సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

నెల్లూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త -వైద్యం ప్రజలు కోరుకున్న విధంగానే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం జిల్లాల్లో మార్పులు చేర్పులు చేసింది. కలువాయి, రాపూరు, సైదాపురం మండలాలను నెల్లూరులో కొనసాగించడాన్ని స్వాగతిస్తున్నాం. మా వినతులను మన్నించి సాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆ మండలాలను యధాతథంగా కొనసాగిస్తున్నారు. గూడూరు నియోజకవర్గంలో ప్రధాన భాగమైన మూడు మండలాలు నెల్లూరులో కలపడం సంతోషం. 2024 ఎన్నికల సందర్భంగా గూడూరు ప్రజలకు చంద్రబాబునాయుడు, లోకేష్‌బాబు ఇచ్చిన హామీని నెరవేర్చినట్లయింది. కందుకూరు నియోజకవర్గ ప్రజలు కూడా మొదటి నుంచి ప్రకాశం జిల్లాలో ఉండాలనే కోరుకున్నారు. వారి కోరికను కూడా ప్రభుత్వం నెరవేర్చింది. ప్రజలు కోరుకున్నట్లుగా రైల్వే కోడూరు తిరుపతి జిల్లాలోకి, రాజంపేట కడప జిల్లాలోకి, రాయచోటిని మదనపల్లి- అన్నమయ్య జిల్లాలో కలిపారు. ఆయా ప్రాంతాల ప్రజలు సౌకర్యాలు, ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయం తీసుకున్న కూటమి ప్రభుత్వానికి, సీఎం నారా చంద్రబాబునాయుడికి ప్రజానీకం రుణపడి ఉంటారు. కలువాయి, రాపూరు, సైదాపురం మండలాలను నెల్లూరులో కొనసాగించడంతో పాటు గూడూరు పట్టణం, గూడూరు, చిల్లకూరు, కోట మండలాలను శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో కలిపిన సీఎం చంద్రబాబు నాయుడికి ప్రత్యేక ధన్యవాదాలు.

రికార్డు నిర్వహణ పారదర్శకంగా ఉండాలి

కోవూరు, డిసెంబరు29 ప్రభాతవార్త : పొదుపు గ్రూపులు రికార్డుల నిర్వహణ పారదర్శకంగా ఉన్నప్పుడే సంఘాలు మరింత బలోపేతం అవుతాయని ఏపీఎం సుబ్బరాజు అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఈసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెర్ప్ ప్రవేశపెట్టిన ఈ -నారీ , సీఆర్‌పీ వ్యవస్థలను పొదుపు గ్రూపులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి మహిళ లక్షాధికారి కావాలన్నదే ప్రభుత్వ ఆశయమని, ఆ దిశగా పొదుపు గ్రూపులు తమ జీవనోపాధులను మరింత పెంపుదల చేసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా సమావేశాలు ఏర్పాటు చేసుకోవడం, అంతర్గత రుణాలు ఇచ్చుకోవడం, తమ జీవనోపాధులను మరింత పెంపుదల చేసేందుకు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర అధ్యక్షురాలు రమ్య, వెలుగు సీసీలు రాజశేఖర్, రాము, శోభ, తదితరులు ఉన్నారు.

ఘనంగా రాజరాజేశ్వరి ఆలయ పాలకమండలి ప్రమాణస్వీకారం
- ఆలయ పాలకమండలి చైర్మన్‌గా ఏలూరు శిరీష ఎంపిక

నెల్లూరు, డిసెంబరు 29, ప్రభాతవార్త-విద్య నగరంలోని స్థానిక దర్గామిట్టలో వెలసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం పాలక మండలి సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని సోమవారం ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిధిగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పాల్గొని ప్రమాణస్వీకారం గావించారు. అనంతరం పాలక మండలి లోని 10మంది సభ్యులలో ఏలూరు శిరీషను ఆయన చైర్మన్‌గా ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఆలయం లోకి వచ్చే ముందే ఎవ్వరైనా వారి వారి అధికారాలను ఆలయం బయటనే వదిలేని లోనికి రావాలన్నారు. తాను కూడా ఎమ్మెల్యే అనే హదాను ఆలయం బయటే వదిలేని సామాన్య భక్తునిలా దర్శనానికి వస్తానన్నారు. ఆలయ సాంప్రదాయాలను, మర్యాదలను గౌరవిస్తూ వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకార్యాలు కలుగకుండా చూసేందుకు సమన్వయంతో పనిచేసేందుకు 10మంది సభ్యులతో పాలకమండలిని ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. అమ్మవారి అనుగ్రహం ఉంటేనే పాలకమండలి చైర్మన్‌గా, సభ్యులుగా ఎంపిక అవుతారని, ఇంతటి అవకాశాన్ని సభ్యులకు అమ్మవారు కల్పించారని, దీనిని వినియోగించుకుని అమ్మవారి కీర్త వెలువరించేలా, ఆలయ అభివృద్ధికి సభ్యులు పాటుపడాలన్నారు. భక్తులకు అసౌకర్యాలు కలుగకుండా ఉండేందుకు అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, తెలుగుదేశం నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, బిజేపి జిల్లా అధ్యక్షులు వంశీధర్‌రెడ్డి, మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, రాజా నాయుడు, జనసేన నేతలు నూనెమల్లిఖార్జున యాదవ్, గునుకుల కిషోర్, పావుజెన్ని చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల పాలిట పెన్నిధి మంత్రి నారాయణ
- 44వ డివిజన్ అధ్యక్షుడు ఏడుకొండలు
- పేద ప్రజల ఇంటి వద్దకే వైద్యం అందించాలన్నది ఓ మంచి కార్యక్రమం
- నారాయణ హాస్పిటల్ ఆన్ విల్స్ వాహనం ద్వారా నిరుపేదలకు ఉచితంగా వైద్యం
- అత్యాధునిక పరికరాలతో వైద్యం అందించిన నారాయణ హాస్పిటల్ వైద్యులు
- మంత్రి నారాయణకు కృతజ్ఞతలు తెలిపిన డివిజన్ ప్రజలు

నెల్లూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త - వైద్యం ప్రజల ఇంటి వద్దకే వైద్యం అందించాలన్న మంచి ఉద్దేశంతో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ హాస్పిటల్ ఆన్ విల్స్ వాహనం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నారని 44వ డివిజన్ అధ్యక్షుడు ఏడుకొండలు, జిల్లా అధికార ప్రతినిధి దర్శి హరికృష్ణ తెలిపారు. నెల్లూరు 44వ డివిజన్లోని కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా నారాయణ హాస్పిటల్స్ ఆన్ వీల్స్ వాహనం ద్వారా పేద ప్రజలకు ఇంటి వద్దే వైద్యం అందించడం జరిగిందన్నారు. అనారోగ్యంతో ఉన్న పేదలకు మంత్రి నారాయణ అందించిన వరం నారాయణ హాస్పిటల్స్ ఆన్ వీల్స్ అని తెలిపారు. పేద ప్రజలకు అన్ని రకాల వైద్య పరీక్షలు, అత్యాధునిక వైద్య పరికరాలు, అనుభవం ఉన్న వైద్యులతో చికిత్స అందిస్తున్నారని తెలిపారు. అవసరమైతే మెరుగైన వైద్యం కోసం నారాయణ ఆసుపత్రిలో ఉచిత వైద్య సేవలకు సిఫార్సు చేస్తున్నాని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నేతలు పిట్టి సత్యనారాయణ, పాతపాటి అశోక్, యానాదిరెడ్డి, దర్శి హరికృష్ణ, జ్రపుల్లా, యూసుఫ్, నిమ్మకాయల సతీష్, టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

బాధితులకు చట్టపరమైన న్యాయం : జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల

నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 29, ప్రభాతవార్త : జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో 111 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పట్ల అలసత్వం ఉండరాదని, ప్రజలతో జవాబుదారీగా వ్యవహరించి పిటీషన్లను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, చట్టపరిధిలో పరిష్కారం చూపాలని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కావలి రూరల్‌కి చెందిన మహిళను, ఆన్లైన్ ట్రేడింగ్ చేస్తే అధిక లాభాలు వస్తాయని కావలికి చెందిన నవీన్ నమ్మించి రూ.7 లక్షలు తీసుకొని, తీసుకున్న నగదు తిరిగి ఇవ్వకుండా అడిగితే బెదిరిస్తున్నాడని విచారించి న్యాయం చేయాలని కోరారు. కోవూరుకి చెందిన రైతుని, అదే ప్రాంతానికి చెందిన మల్లికార్జున రెడ్డి అనే ధాన్యం వ్యాపారి తన వద్ద రూ. 65 లక్షలు విలువ గల ధాన్యాన్ని కొనుగోలు చేసి నగదు ఇవ్వలేదని అంతేకాకుండా పలువురు రైతులు వద్ద సుమారు కోటి రూపాయలు పైగా ధాన్యం కొనుగోలు చేసి ఎటో వెళ్లిపోయారని ఆహకీ కనుగొని విచారించి న్యాయం చేయాలని కోరారు. బుచ్చికి చెందిన మహిళను, తన భర్త అత్తమామలు కొట్టి వేధిస్తున్నారని అదేవిధంగా జలదంకికి చెందిన మహిళను, తన భర్త అత్తమామలు ఆడపడుచులు మానసికంగా వేధిస్తూ ఉన్నారని, తన వద్ద అనారోగ్యంతో ఉన్న ఇద్దరు పిల్లలు అందర్నీ ఇబ్బంది పెడుతున్నారని, కౌన్సిలింగ్ నిర్వహించి, కుటుంబాన్ని చక్కదిద్దాలని కోరారు. సంగంకి చెందిన మహిళ తన భర్త మున్వర్ నుండి రక్షణ కల్పించాలని, గతంలో తనమీద హత్యాయత్నం కేసులో జైలుకెళ్ళి వచ్చాడని, ప్రస్తుతం తన ఇంటి చుట్టూ తిరుగుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని, న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్ సౌజన్య, ఆత్మకూరు డిఎస్పి వేణుగోపాల్, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, పిసిఆర్ సీఐ భక్తవత్సల రెడ్డి, మహిళా స్టేషన్ సీఐ సుబ్బారావు, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి నారాయణకు ధన్యవాదాలు తెలిపిన స్టోన్‌హస్‌పేట వాసులు
- సర్వేనెంబర్112 కష్టాలు తీరటంతో ప్రజల్లో హర్షం

నెల్లూరు, డిసెంబరు 29, ప్రభాతవార్త-విద్య ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్న తమ సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేసిన రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర ఎండోమెంట్‌శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్లా లకు 6వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ కొండా ప్రవీణ్ శంకర్ ధన్యవాదాలు తెలిపారు. సోమవారం నగరంలోని స్థానిక 6వ డివిజన్ తెలుగుదేశం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గత అనేక సంవత్సరాలుగా స్టోన్‌హౌస్ పేటలోని సర్వేనెంబర్ 112 లో ఉన్న సుమారు 5000మంది ప్రజలు నానా ఇబ్బందులు పడాల్సి వచ్చిందన్నారు. ఈ సర్వేనెంబర్‌లోని 60 ఎకరాలు భూమి, స్టోన్‌హౌస్‌పేట నుండి నవాబుపేట వరకు ఉందని అయితే గతంలో ఇది దేవాదాయశాఖ ఆధీనంలో ఉనట్లు రిజిస్టర్ కార్యాలయంలో ఉందన్నారు. దీనితో ఈ స్థలాలనుఅమ్ముకోలేక , చాలా ఇబ్బందులు పడే వాళ్లమని తెలిపారు. దీంతో స్థానికులు తాము కలిసి మంత్రి నారాయణకు సమస్యను విన్నవించుకోగా ఉన్నతాధికారులు, ఎండోమెంట్ అధికారులను ఆదేశించటంతో నిజనియాలు వెలుగులోకి వచ్చాయని, కేవలం కొద్దిస్థలం మాత్రమే దేవాదాయశాఖది ఉందని, మిగిలిన భూమి ప్రజలదేనని రిపోర్టురావటంతో మంత్రి నారాయణ ఆదేశాల మేరకు కలెక్టర్ హిమాన్షు శుక్లా 112ను నిషేదిత ప్రాంతం నుండి తోలగించారన్నారు. ఇందుకోసం కష్టపడిన జిల్లా ఎండోమెంట్ అధికారులకు, ఆయన ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, సాయి, మెహిత్, చరన్, శశి, తదితర నాయకులు పాల్గొన్నారు.

అనంతపురంలో రీసర్వేపై గ్రామ సభ

కలిగిరి, డిశెంబర్29, ప్రభాతవార్త: కలిగిరి మండలం అనంతపురంలో గ్రామ రీసర్వేపై సోమవారం గ్రామ సభ నిర్వహించినట్లు కలిగిరి మండల ఇన్చార్జీ తాసిల్దారు మొలతాటి గిరీష్ తెలిపారు.ప్రభాతవార్తతో మాట్లాడుతూ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు ప్రజలు రావడం జరిగిందన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే జరిగే సమయంలో అధికారులు ప్రజలకు సరైన సమాచారం అంద జేస్తారన్నారు. ఈక్రమంలో రైతులు తమ భూములకు సంభందించి తమ వద్ద ఉన్న ఆదారాలు, పాస్‌బుక్కు, 1బిలు, మిగిలిన రికార్డులు ఏమున్నా వాటిని వచ్చిన అధికారులకు చూపాలన్నారు.

పట్టుదలతో విజయాలు మీ సొంతం

కోవూరు, డిసెంబరు29 ప్రభాతవార్త : పదవ తరగతి విద్యార్థులు పట్టుదల పట్టి చదివితే విజ యాలు మీ సొంతం అవుతాయని ప్రదా నోపాధ్యాయులు సోఫియా కిరణ్మయి అన్నారు. కోవూరులోని పీఆర్ఎన్ బాలికోన్నత పాఠశాలలో సోమవారం పదవ తరగతి విద్యార్థులకు బీసీ సంక్షేమ వసతి గృహ సంక్షేమాధికారి సుమలత రెడ్డి బలవర్ధకమైన పౌష్టికాహారం తన సొంత నిధులతో అందించారు. ఈ సందర్భంగా సంక్షేమాధికారికి విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఈ వంద రోజుల ప్రణాళికను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు కూడా తమ బిడ్డలను ఈ ప్రణాళిక పూర్తయ్యేంత వరకు పాఠశాలకు పంపేలా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

శునకాల నియంత్రణలో ప్రత్యేక డ్రైవ్ వెటర్నరీ డాక్టర్

నెల్లూరు కార్పోరేషన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త : నెల్లూరు నగరపాలక సంస్థ కమీషనర్ వై.ఓ.నందన్ ఆదేశాల మేరకు వెటర్నరీ వైద్యులు మదన్‌మోహన్ నేతృత్వంలో వీధుల్లో సంచరించే శునకాలను నియంత్రించే క్రమంలో భాగంగా సోమవారం ప్రేత్యక డ్రైవ్ నిర్వహించారు. స్థానిక ఆత్మకూరు బస్టాండు, వేదయపాలెం, కొండాయపాలెం ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ ద్వారా 12 వీధి శునకాలను పట్టుకొని స్థానిక పాత మున్సిపల్ కార్యాలయంలోని ఏబిసి సెంటర్‌కు తరలించారు.

డాక్టర్ ఇందిరమ్మ ఆత్మకు శాంతి చేకూరాలి

కావలి, డిసెంబర్ 29 ప్రభాతవార్త : కావలి పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యురాలు చెన్నారెడ్డి ఇందిరమ్మ మృతిపట్ల కావలి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి దిగ్భ్రాంతిని వ్యక్తం చేయడం జరిగింది. ఆ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడారు. ప్రభుత్వ వైద్యురాలిగా ఇందిరమ్మ పేద ప్రజలకు అందించిన వైద్యసేవలు మరువలేనివని కొనియాడారు. ఎన్నో ఉచిత వైద్య శిబిరాల్లో పాల్గొని వైద్యసేవలు అందించారని కొనియాడారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చూకూరాలని వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి వారికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు.

బీజేపీ యువ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా సీహెచ్ భరత్‌రెడ్డి

నెల్లూరు అగ్రికల్చర్, డిసెంబర్ 29, ప్రభాతవార్త : భారతీయ జనతా యువ మోర్చా నూతన జిల్లా అధ్యక్షుడిగా సీహె చ్ భరత్ రెడ్డిని బీజేపీ జిల్లా అధ్యక్ష ులు ఎస్.వంశీధర్‌రెడ్డి నియమి ంచడం జరిగి ంది. ఈ సందర్భంగా బీజేవైఎం నూ తన జిల్లా అధ్యక్షులు సీహెచ్ భరత ్‌రెడ్డి మాట్లాడుతూ బీజేవైఎం జిల్లా అధ్యక్షుడిగా తనను ఎన్నుకున్నందుకు పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్.వంశీధర్‌రెడ్డికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ యువత కోసం చేస్తున్నటువంటి అనేక రకమైన కార్యక్రమాలను గ్రామ స్థాయికి చేర్చడంలో యువ మోర్చా ముందుంటుందని తెలిపారు. అదే విధంగా జిల్లాలో ఉన్న యువతను అందరిని కూడా సంఘటితం చేసి మేడిన్ ఇండియా మేకింగ్ ఇండియా స్కిల్ ఇండియా లాంటి కార్యక్రమాలలో మరింత భాగస్వామ్యం చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.

పార్టీలకతీతంగా పరామర్శించిన నేతలు

కోవూరు, డిసెంబరు29 ప్రభాతవార్త : కోవూరు నియోజకవర్గ ఎన్‌టీవీ రిపోర్టర్ రాజశేఖర్ మృతదేహాన్ని పార్టీలకతీతంగా అన్ని పార్టీల నేతలు, వివిధ శాఖల అధికారులు సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగో పాల్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థాన చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, పార్టీ సీని యర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, మధుసూదన్‌రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లు

కోవూరు, డిసెంబరు29 ప్రభాతవార్త : కోవూరు లోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మాం ్గశిర మాస ముక్కోటి ఏకాదశి పర్వదినం సంద ర్భంగా మంగళవారం ఆలయంలో ఈ ఏకాదశి పర్వదినానికి సంబంధించి ద్వారా దర్శన ఏర్పాట్లను ఆలయ ప్రధా న అర్చకులు నాగరాజా చార్యుల ఆధ్వర ్యంలో సోమ వారం చేపడు తున్నారు. గతం కంటే మిన్నగా భక్తుల సహకారంతో ఈ సారి ముక్కోటి ఏకాదశి ద్వారా దర్శన ఏర్పాట్లను భక్తులు ఆకట్టుకునే విధంగా చర్యలు తీసుకున్నారు.మంగళవారం వేకువజామునే భక్తులు స్వామివారికి దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు.

డిగ్రీ కళాశాలలో ఘనంగా అటల్ స్మృతి సమ్మేళనం

రావూరు,డిసెంబరు29ప్రభాతవార్త : మండల కేంద్రమైన రావూరుకు సమీపంలోని మద్దెలమడుగు వద్ద వున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దివంగత భార తదేశ ప్రధాని భారతరత్న అటల్ బీహారీ వాజ్‌పేయ్ గారి స్మృతి సమ్మేళాన్ని నిర్వహించారు.ఈకార్య క్రమంలో రాష్ట్ర బిజేపి కార్యవర్గ సభ్యుడు, వెంకట గిరి నియోజకవర్గం కన్వినర్ ఎస్.ఎస్.ఆర్ నాయు డు పాల్గొని భారత దేశ ప్రధానిగా అటల్ బీహారీ వాజ్‌పేయ్ చేసిన సేవలను తెలియచెప్పారు. నాడు ఆయన చేసిన అనేక అభివృద్ధి కార్యక్రమాలు నేడు ఆచరణ పోంది అమలు అవుతున్నట్లు వివరిం చారు. ఈ కార్యక్రమంలో బిజేపి సినియర్ నాయకురాలు కండ్రిగ ఉమా, పార్టీ మండల కన్వినర్ దూదల పెంచలయ్య, కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ హనుమంతయ్య, పలువురు ఆద్యాపకులు, బిజేపి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

రైలు కిందపడి వృద్ధుడి ఆత్మహత్య

నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 29, ప్రభాతవార్త: రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుని సుమారు 63 ఏళ్ల వయసు కలిగిన గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందిన సంఘటన సోమవారం ఉదయం నగరంలోని సౌత్ రైల్వే స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. మృతుడు సుమారు ఐదున్నర అడుగుల ఎత్తు ఉండి పసుపు రంగు టీ షర్ట్ దానిపై పాచి కలర్ స్వేటర్ షర్టు ధరించి ఉన్నట్లు, మృతుడిని గుర్తించడానికి మృతుని వద్ద ఎటువంటి ఆనవాళ్లు లభించలేదని పోలీసులు తెలిపారు. రైల్వే స్టేషన్ మాస్టర్ ఫిర్యాదు మేరకు రైల్వే ఎస్సై హరిచందన కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

ప్రమాదవశాత్తు వృద్ధురాలు మృతి

నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 29, ప్రభాతవార్త : ఇంట్లో ఒంటరిగా ఉంటున్న వృద్ధురాలు ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందిన సంఘటన స్థానిక నజీర్ తోటలో చోటు చేసుకుంది. పడవల రామమ్మ (74) అనారోగ్య రీత్యా నజీర్ తోటలోని తన నివాసంలో ఒంటరిగా జీవిస్తుంటారు. కుటుంబ సభ్యులు వచ్చి చూసి వెళ్తూ ఉంటారు. ఈ క్రమంలో రామమ్మ కుటుంబ సభ్యులు ఆదివారం ఆమెను ఫోన్ ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నించినప్పటికీ స్పందన లేకపోవడంతో అనుమానం వచ్చి, ఇంటి వెనుక భాగంలోని తలుపు గ్రిల్స్ లోపల నుంచి తాళం వేసి ఉండటంతో పగలగొట్టి లోపలికి వెళ్లగా, ఆమె నేలపై పడిపోయి మృతి చెంది ఉన్నట్లు గుర్తించారు. ఈ సంఘటనపై మృతురాలి మనవరాలు పడవల విజయ శాంతి ఫిర్యాదు మేరకు నవాబుపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రస్తుతానికి ఈ సంఘటనలో ఎటువంటి అనుమానాస్పద పరిస్థితులు లేవని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని, పూర్తి వివరాలపై దర్యాప్తు కొనసాగుతోందని సీఐ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.

సొసైటీ లో రైతులు రుణాలు రద్దు చేయాలి

విడవలూరు,డిసెంబర్ 29 ప్రభాతవార్త : రైతులు సొసైటీలో తీసుకున్న రుణాలను రద్దు చేయాలని ఆంధ్ర ప్రదేశ్ రైతు,కౌలు రైతుల సంఘాలు, సిపిఎం పార్టీ ఆధ్వ ర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ప్రభుత్వం చెప్పిన విధంగా రైతులకు సొసైటీలు తీసుకున్న రుణాల రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక తహశీల్దార్ కె. చంద్రశేఖర్ కు వినత పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్య క్షులు మడపర్తి అంకయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్, రైతు సంగం నాయకులు మస్తానయ్య, బడుగు సుబ్బయ్య,కౌలు నాయ కులు ఎస్కే ఖాదర్ మస్తాన్, కుడుముల మోహన్, ఏనేటి సుధాకర్, రఘురామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్ఆర్ జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం

కావలి, డిసెంబర్ 29 ప్రభాతవార్త : మాజీ ఒం గోలు పార్లమెంట్ సభ్యులు స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి జ్ఞాపకార్థం స్థానిక ఎంఎస్ఆర్ డిగ్రీ కళాశాల నందు సోమవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. కళాశాల విద్యా ర్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది రక్తదా నం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రినిస పాల్ టి.ఉమ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కళాశాలలో స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి జ్ఞాపకార్థం వారి వర్ధంతి సందర్భంగా రక్తదానశిబిరం కావలి రెడ్‌క్రాస్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఏడాది కూడా వర్ధంతి రోజున తుపాన్ కారణంగా వాయిదా పడడంతో సోమవారం నిర్వహించడం జరిగిందని తెలిపారు. రక్తదానం చేసిన వారికి హెచ్‌డిఎఫ్ బ్యాంకుచే బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ట్రెజరర్ అరికట్ల మదుసూదనరావు,వైస్ ఛైర్మెన్ కె.హరినారాపరెడ్డి, రెడ్‌క్రాస్ లైఫ్ నెంబర్ గడ్డం శ్రీనివాసరావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కిరణ్, ఏఓ మదు, రెడ్‌క్రాస్ సిబ్బం దిపాల్గొన్నారు.

మందాటి చెరువు కలుజు కాలువ ఆక్రమణలను తొలగించాలి

కావలి, డిసెంబర్ 29 ప్రభాతవార్త : కావలి మందాటి చెరువు కలుజుకాలువ ఆక్రమణలను తక్షణమే తొలగిం చాల ని, ఆక్రమంగా నిర్మాణం అవుతున్న సెల్‌టవర్‌ని కూడా తొలగించాలని వామపక్ష పార్టీలు సోమవారం కావలి ఆర్డీఓకు వినతిపత్రం ఇచ్చారు. ఆర్డీఓ సానుకూలంగా స్పం దించి తక్షణమే రెవెన్యూ ఇరిగేషన్ అధికారులకు ఆక్రమణ తొలగించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వామపక్ష పార్టీ నేతలు సిపిఎం పసుపులేటి పెంచలయ్య, అడ్వకేట్ కరవది భాస్కర్, సిపిఐ కొప్పర్తి నాగరాజు, నాయకులు క్రిష్ణ మాట్లాడుతూ ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు కలు కాలువ ఆక్రమణలను మార్కింగ్ చేశారని మార్కింగ్‌చేసిన మేరకు ఉన్న ఆక్రమణలను కట్టడాలను తొలగించాలని డిమాండ్ చేశారు. ఆక్రమించి కట్టడాలు చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అధికారులను కోరారు. అధికారులే ఆక్రమణ గుర్తించినప్పుడు వాటిని తొలగించడానికి ఎందుకు మీనమేషాలు లెక్కిస్తు న్నారని అదికారులను ప్రశ్నించారు. రాజకీయ శక్తులకు లొంగకుండా అధికారులు చిత్తశుద్ధితో మందాటి చెరువు ఆక్రమణ తొలగించి చెరువులు కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ముందుగా ఆక్రమణకు గురైన మందాటి చెరువు కలుజు కాలువను ఆక్రమంగా నిర్మాణం అవుతున్న సెల్‌టవర్ నిర్మాణాన్ని పరిశీలించడం జరిగిందన్నారు.

కూటమి నేతలు బీజేపీ కార్యకర్తలకు ధన్యవాదాలు

నెల్లూరు అగ్రికల్చర్, డిసెంబర్ 29, ప్రభాతవార్త : కలువాయి, రాపూరు, సైదా పురం, గూడూరు మండలాలను నెల్లూరు జిల్లాలో కలిపేందుకు జిల్లాకు చెందిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, బీజేపీ నేతలు,కార్యకర్తలకు బీజేపీ సీనియర్ నాయకులు మిడతల రమేష్, సోమ వారం ఒక ప్రకటనలో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విభజన వలన కలిగే నష్టా లను ఫ్రీ జెజిట్ నోటిఫికేషన్ ద్వారా బీజేపీ నేతలు మొట్టమొదటి అభ్యంతకర పత్రా న్ని నెల్లూరు జిల్లా కలెక్టర్‌కు,అనంతరం తిఉపతి జిల్లా కలెక్టర్‌కు సమర్పించిన మీదట కూటమికి చెందిన మంత్రులు ఎమ్మెల్యేలలో ఈ నాలుగు మండలాలను నెల్లూరు జిల్లాలోనే ఉం చాలని తీసుకున్న నిర్ణయం పట్ల అంతా సుముకత వ్యక్తం చేస్తున్నాని అందరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ నాలుగు మండలాల ప్రజలు జేఏసీగా ఏర్పడి చేసిన నిరవధిక ఆందోళనలతో ప్రభుత్వం స్పం దించినందుకు సర్వత్రా ఆనందం వ్యక్తం అవుతుందని వెల్లడించారు. నీటి వివాదాలు తలెత్తకుండా తీసుకున్న ఈ నిర్ణయం పట్ల తమ పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.

స్పెషల్ ఇంటెన్స్ రివిజన్ శిక్షణ కార్యక్రమం

వలేటివారిపాలెం, డిసెంబర్ 29, ప్రభాతవార్త : స్పెషల్ ఇంటెన్స్ రివిజన్ ఎన్నికల కమీషన్ సూచ నలను ఏఎస్ఓ బి.కృష్ణవేణి తెలియజేశారు. సా నిక ఎంపీడీవో సమావేశపు హాల్‌లో బీఎల్ఓ, బీఎ ల్ఓ శిక్షణ కార్య క్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగి న సమావేశంలో ఆమె మాటా ్లడుతూ బీఎ ల్ఓ, బీఎల్ ఏలు చేయాల్సిన పక్రి యను తెలియ జేశా రు. ఈ సమావేశంలో ఆర్ఐ ప్రసాద్,సూపర్‌వై జర్లు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులకు భయపడం : వైసిపి నాయకులు

మనుబోలు డిసెంబర్ 29 ప్రభాతవార్త : టిడిఎ ి నాయకులు పెట్టే అక్రమ కేసులకు భయపడేది లేదని వైసిపి మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి అన్నారు.సోమవారం బొమ్మిరెడ్డి వసతి గృహంలో ఆయన విలేఖర్ల సమావేశాన్ని నిర్వహించారు. పోలీ సులు అడ్డుపెట్టుకొని తమపై జులుంను ప్రదర్శి స్తున్నారని ఆరో పించారు సంస్కారం లేని మాటలు మేము మాట్లాడటం లేదని సోమిరెడ్డి నుండి మేము నేర్చుకోవాల్సి న అవసరం లేదని ఆయన విమర్శి ంచారు.మానాయకుడు గురించి మాట్లాడితే ఊరుకో మన్నారు.మా నాయకుడు పదేపదే సిబిఐ అధికారుల చే విచారణ చేయమని చెప్పుంటే ఎందుకు మీరు దాట వేస్తున్నారని ప్రశ్నించారు.అనంతరం వైసిపి నాయకులు ఆవుల తులసిరామ్‌యాదవ్ మాట్లాడుతు మానా యకుడి గురించి మాట్లాడే స్థాయి మీధి కాదన్నారు. అసైన్‌మెంట్ భూములు ఆమ్మేది మీరు కాదా మీ ఉడత బెదిరింపులకు ఏనాడు భయపడమన్నారు. గతంలో రాజపోలుపాడు వద్ద రివర్స్ సిస్టంలో నిటిని పంపీజి చేసి నలబై లక్షలు స్వాహా చేసింది వాస్తవం కాదా అన్ని ప్రశ్నించారు.అనంతరం బాస్కర్ గౌడ్ మాట్లాడుతు జడ్సి చైర్మన్ జడ్సి చైర్మన్‌గా ఉన్న సమయం నుండి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఎలాంటి వ్యకో అందరికి తెలుసు నన్నారు.నిజాయితీ గల వ్యక్తి అని గతంలో విజిలెన్స్ విచారణలో కూడా తేలిందని అన్నారు.అలాంటి వ్యక్తి గురించి ఏమైనా మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.వైసిపి సర్వేపల్లి ప్రచార కమీటి అద్యక్షులు మహేంద్ర వర్మ మాట్లాడుతు మా నాయకుడిపై అవినీతి చేశాడని ఆరోపిస్తున్నారని ఒక అవినీతి అయినా నిరూపించగలరా అని ప్రశ్నించారు. రైతులకు ఏమి చేసేరు అని ప్రశ్నించారు. వైసిపి నాయకులు ముంగర రవీంద్రరెడ్డి,తుపాకుల గిరి,చలగల దయాకర్ అంకయ్య,అన్వర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పంపిణీ వ్యవస్థ బలోపేతానికి కృషి
సివిల్ సప్లయిస్ డైరెక్టర్ రోణంకి గోవిందరావు

నెల్లూరు కలెక్టరేట్, డిసెంబరు 29, ప్రభాతవార్త : జిల్లాలో ప్రజలు సంతృప్తి చెందేలా ప్రజా పంపిణీ వ్యవస్థ బలోపే తానికి అధికారులు కృషి చేయాలని సివిల్ సప్లయిస్ డైరెక్టర్ రోణంకి గోవిం దరావు సూచించారు. సోమవారం నెల్లూరు ఆర్ అండ్ బి అతిథి గృహంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులతో డైరెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించి రేషన్ దుకాణాలు, గ్యాస్ సరఫరా ఏజెన్సీల ద్వారా అందిస్తున్న పౌర సేవలపై కూలంకషంగా సమీక్షి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ షాపులను తరచుగా తనిఖీ చేయాలని సూచించారు. ఆర్డీవోలు కూడా షాపుల పనితీరును ఆకస్మికంగా తనిఖీ చేపట్టాలన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణి పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. 65 సంవత్సరాల పైబడిన వృద్ధులకు ఇంటి వద్దకే వెళ్లి అందిస్తున్న రేషన్ పంపిణీని మెరుగుపరచాలన్నారు. గ్యాస్ ఏజెన్సీలను కూడా తనిఖీలు చేపట్టి నిరక్ష ్యంగా ఉన్న డీలర్లపై చర్యలు తీసుకోవాలని సూచించారు. పౌరసరఫరాల సేవలపై ఐవీఆర్ఎస్ ద్వారా ప్రభుత్వం ప్రజల అభిప్రాయాన్ని సేకరిస్తుందని, సేవల్లో ఎటువంటి లోపం ఎదురైనా సంబంధిత అధికారులు, డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రజల సంతృప్తే ప్రధాన లక్ష ్యంగా అధికారులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి బి లీలారాణి, ఏఎస్ఓలు లక్ష్మీ ్మనారాయణ రెడ్డి, పుల్లయ్య, సిఎస్ డిటిలు తదితరులు పాల్గొన్నారు.

అక్కం గ్రామంలో యూరియాకి ఇబ్బంది పడుతున్న రైతులు

మనుబోలు డిసెంబర్ 29 ప్రభాతవార్త : మనుబోలు మండలం అక్కంపేట గ్రామంలో యూరియా అంద లేదని సోమవారంనాడు ఆందోళన చేపట్టారు.ఈ సంద ర్భంగా రైతులు మాట్లాడుతు ఇప్పటి వరకు సన్న చిన్న కారు రైతులకు ఒక బస్తాయూరియా కూడా ఇవ్వని వాళ్ళు 300 మందికిపైగా ఉన్నారని తెలి పారు. వచ్చిన యూరియాను కొందరు తెలుగుదేశం నాయకు లు అక్కం పేట గ్రామంలోని కొందరు దళితుల పేర్ల మీద వడ్లపూడి గ్రామ సర్వే నెంబర్‌లతో సాగు రాయిం చుకొని యూరియాను తరలించడం సిగ్గు చేటు అని అన్నారు.కూటమి ప్రభుత్వం హయాంలో సన్న చిన్న కారు కారు దళిత రైతులు మాత్రం 350 రూపా యాలు బట్టి బయట మార్కెట్‌లో తెచ్చుకుంటుంటే గ్రామ ల్లో తెలుగుదేశం నాయకులు మాత్రం వచ్చిన యూరియాను వచ్చినట్టు తీసుకొని వెళ్లడం విడ్డూరంగా ఉంద ని అన్నారు. అధికార పార్టీ నాయకులు రైతు భరోసా కేంద్రంలోకూర్చుని మేము చెప్పిన వాళ్ళకు మాత్రమే ఇవ్వాలని అని పెత్తనం చేయడం ఏమిటని ప్రశ్నించారు. దీనిపై ప్రభుత్వం అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పేద రైతులకు యూరి యా అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

కృష్ణపట్నం ఐడిబిఐ బ్యాంకు శాఖను అభినందించిన మల్లికార్జున యాదవ్

ముత్తుకూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త : పిల్లల భవిష్యత్తును బంగారు బాటసేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు స్కూళ్లకు సహాయ సహకారం అందిం చాలని టిడిపి మండల అధ్యక్షులు మల్లికార్జున యాదవ్ అన్నారు. సోమవారం ముత్తుకూరు మండ లంలోని కృష్ణపట్నం పంచాయతీలోని గోపాలపురంలో ఉన్న ఎలి మెంటరీ స్కూలుకు ఐడిబిఐ కృష్ణపట్నం ఐడిబిఐ శాఖ టేబుల్స్, కుర్చీలు, బీరువాతో పాటు వాటర్ ప్యూరిపై యర్ 62,500 విలువైన వస్తువులు అందజేసారు. ఆ బ్యాంక్ యాజమాన్యాన్ని ఆయన మనస్పూర్తిగా అభినందించారు. ప్రతి ఒక్కరు తాము చదువుకున్న స్కూలుకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనంతరం గ్రామస్తుడు పూసల బాబురావు మాట్లాడుతూ ఐడిబిఐ బ్యాంక్ శాఖను మా ఎలిమెంటరీ స్కూ లుకు కొంత సహాయం చేయమని అడగ్గానే వెంటనే స్పందించి స్కూల్‌కి అందజేయడం శుభ పరిణామం అన్నారు. ప్రతి ఒక్కరు కూడా ఆయా గ్రామాల్లో ఉన్న స్కూలుకు ఏదో ఒక సంబంధించిన వస్తువులు అందజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి తెలుగు యువత అధ్యక్షులు రాగాల శివకృష్ణ, కృష్ణపట్నం దేవస్థానం చైర్మన్ మామిడాల శ్రీనివాసులు, ఐడిబిఐ కృష్ణపట్నం శాఖ నజీర్ హుస్సేన్, గూడూరు బ్రాంచ్ మహేంద్ర, ఎంఈఓలు మధుసూదన్ రావు, హేమ సుందర్, గ్రామస్తులు శేఖర్, దయా కర్ లక్ష్మి బాబు, హెడ్మాస్టర్ జి నరసింహారెడ్డి, టీచర్ టీవీ శర్వాణి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పై దుమ్ము ధూళిని శుభ్రం చేయించండి
– ఎంపిడిఓకు గ్రామస్తులు వినతి

ముత్తుకూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త : రోడ్డు పై దుమ్ము ధూళిని శుభ్రం చేయిం చా లని ఎంపిడిఓకు ముత్తుకూరు హరిజ నవాడ గ్రామస్తులు వినతి పత్రం సోమవారం అంద జేసారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాటా డుతూ గతంలో అధాని కృష్ణపట్నం పోర్టు యాజమాన్యం రోడ్డును ఎంఆర్ఓ ఆఫీస్ నుంచి ముత్తుకూరు హరిజనవాడ రోడ్డు వరకు శుభ్రం చేస్తున్నారని, ఇప్పుడు చేయక పోవడంతో దుమ్ము ధూళితో ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పం దించి రోడ్డు క్లీన్ చేపించాలని కోరారు. వార్డు మెంబర్ ప్రళయకారి మణి, మక్కి శ్రీహరి యాదవ్, దుర్గా, ప్రసాద్, నవీద్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణపట్నం, బ్రహ్మదేవం గ్రామాల్లో పర్యటించిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

ముత్తుకూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త : వైసిపి ప్రభుత్వంలో తాము అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజలకు అండగా నిలిస్తే సోమిరెడ్డి అవినీతి, అక్రమాలు చేస్తున్నారని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కృష్ణపట్నం, బ్రహ్మదేవం గ్రామాల్లో ఆయన పర్యటించారు. అలాగే ఇటీవల మృతి చెందిన వార్డు సభ్యుడు కన్నయ్య, సుబ్బమ్మల కుటంబాలను పరామర్శించి, ఇటీవల గాయపడిన అక్కయ్యగారి అంకయ్యని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కాకాణి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి శక్తి వంచన లేకుండా కష్టపడుతున్నారన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను కోల్పోయినా, తమ సొంత కుటుంబ సభ్యులను కోల్పోయిన భావన, బాధ కలుగుతుందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి సంక్షేమాన్ని అందించేందుకు ప్రతి ఏడాది సంక్షేమ క్యాలెండర్‌ను విడుదల చేసి క్రమం తప్పకుండా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ముత్తుకూరు మండలంలో సుదీర్ఘకాలంగా పరిష

పిడిఎస్‌యు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన

నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 29, ప్రభాతవార్త : తిరుపతి జిల్లా వద్దు నెల్లూరు జిల్లా ముద్దు.పిడిఎస్‌యు.. సేవ్ నెల్లూరు జిల్లా అంటూ సోమవారం నెల్లూరు నగరంలో పిడిఎస్‌యు ఆధ్వర్యంలో విఆర్‌సి గ్రౌండ్ నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ ఆఫీస్ ముందు నిరసన వ్యక్తం చేసి జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. జిల్లా అధ్యక్షులు ఎం సునీల్ మాట్లాడుతూ జిల్లాల పునర్విభజన భాగంగా గూడూరును తిరుపతి జిల్లాల్లో కలపడం జరిగింది. అయితే ప్రతిపక్షంలో ఉన్న గత సీఎం గూడూరును తిరుపతి జిల్లాలోను కలపుతామని హామీ ఇచ్చారు. అధికారులకు వచ్చిన తర్వాత సైదాపురం, రాపూర్ కలువాయి. మండలాలను కూడా తిరుపతిలో కలుపుతామని. ప్రపోజల్ పెట్టారు. అయితే దీని నిరసనగా గత నెల రోజుల నుంచి జేఏసీ ఆధ్వర్యంలో నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. సీఎం స్పందించి ఇచ్చిన హామీని నిలబెట్టుకొని గూడూరు నియోజకవర్గం నెల్లూరు జిల్లాలో కలపాలి. మిగిలిన మూడు మండలాలను కూడా నెల్లూరు జిల్లాలోనే ఉంచాలని అక్కడున్న ఖనిజ సంపదనంతా కూడా ఒక పారిశ్రామ్మకవేత అవసరాల కోసం ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని, కనుక వెంటనే సైదాపురం కలువైరాపూర్ మండలాలను గూడూరును.నెల్లూరు జిల్లాలోనే కలపాలని పిడిఎస్యు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్కే షారుక్, అధ్యక్షులు ఎం సునీల్, సిటీ అధ్యక్షులు కే ఆసిర్ సభ్యులు నవీన్, హర్ష, వెంకీ, తాహిర్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంఇఒల చే ఎపిటిఎఫ్ డైరీ , క్యాలెండర్ ఆవిష్కరణ

అనుమసముద్రంపేట,డిసెంబరు29,ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్‌టీచర్స్ ఫెడరేషన్, ఏఎస్‌పేట మండల శాఖ 2026 సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను ఏఎస్‌పేట మండల విద్యాశాఖాధికారులు ఎం.జ్యోతి, సాయిప్రసాద్‌లు ఎంఇఒ కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఎపిటిఎఫ్ ఏఎస్‌పేట మండల శాఖ ఉపాధ్యాయులకు, పాఠశాలలకు అవసరమైన వాల్ క్యాలెండర్లు , స్టిక్కర్ కాలెండర్లు, మధ్యాహ్న భోజనం మెనూ, సిఎల్‌బుక్, పాకెట్‌బుక్‌లను, ఎంఇఒలు, ఫెడరేషన్ బాధ్యులు కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు అధికారులు కలిసి 2026 సంవత్సంలో విద్యాపరంగా మంచి ఫలితాలు సాధిఇంచాలని ఆకాంక్షించారు. అనంతరం మండలంలోని పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు ఫెడరేషన్‌బాధ్యులు కాలెండర్లు, సియల్ బుక్స్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు సురేంద్రరెడ్డి, జిల్లా కమిటీ బాధ్యులు రామసుబ్బారెడ్డి, శివకుమార్, బి.ప్రసాద్, మండల అధ్యక్షుడు పి.శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శి రాఘవరెడ్డి, మండల బాధ్యులు పి.ప్రభుదాసు, డి.ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

గోల్డ్‌మెడల్ సాధించిన ఠాగూర్ స్కూల్ విద్యార్థులు

అనుమసముద్రంపేట ,డిసెంబరు29,ప్రభాతవార్త: అమీర్ ఆర్ట్స్ అకాడమీ వారు దేశవ్యాప్తంగా నిర్వహించిన 10వ ఆల్ ఇండియా చిల్డ్రన్స్ ఆర్ట్స్ కాంపిటీషన్ 2025లో ఏఎస్‌పేటలోని ఠాగూర్ హైస్కూల్ విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించారు. ఆదివారం నెల్లూరులోని టౌన్‌హాల్లో జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులు ఎస్.విజయ్, వి.సాయిమహిత్, పి.గాయత్రి, సి.హెచ్.వైష్ణవి, ఎస్.డి.జోయాఫిర్దోజ్, జి.వి.కిన్నిత్ , అనే విద్యార్థులు గోల్డ్‌మెడల్, సర్టిఫికేట్స్ అందుకున్నారు. విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్య యం సి.హెచ్.వి.రమణారెడ్డి, కె.దొరస్వామిరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు. ఈసందర్భంగా పిల్లలను ప్రోత్సహించిన ఉపాధ్యాయులు కె.పి.ప్రసాద్, ఎస్.కె.ఖాదర్‌బాషా, ఎ.సుమతి లను యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు.

గండవరం సచివాలయం ఆకస్మిక తనిఖీ

కొడవలూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త : మండలం గండవరం, గౌతమ్ నగర్ సచివాల యాలను డిప్యూటీ ఎంపీడీవో శ్యాంసుందర్ ఆకస్మిక తనిఖీలు చేశారు. సచివాలయంలో రికార్డులను తనిఖీ చేసి సిబ్బంది తప్పనిసరిగా విధులకు హాజరుకావాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే చేసి సమగ్ర వివరాలు సేకరించి, సంక్షేమ పథకాల పంపిణీలో అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేలా, అనర్హులను తొలగించడం సర్వేలో పూర్తి ప్రణాళిక సేకరణ చేసి నమోదు పరచాలని సచివాలయం సిబ్బందికి సూచించారు. అలాగే సిటిజన్ ఈ కేవైసీ వివరాలు ఆన్లైన్లో పొందుపరచాలని ఆయన తెలిపారు.విధి నిర్వహణలో నిర్లక్ష్యం వ్యవహరిస్తే పై అధికారులకు తెలియపరచి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

ప్రకృతి ఆకుకూరలు పంపిణీ

కొడవలూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త : సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయంతో పండించిన ఆకుకూరల స్టాల్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దారు కె. స్ఫూర్తి రెడ్డి మాట్లాడుతూ మందులతో పండించిన పంటల కంటే ప్రకృతి వ్యవసాయంతో పండిన ఆకుకూరలు ఆరోగ్యానికి మంచిదని ఆమె తెలిపారు. పండించిన రైతుల వద్ద నుండి నేరుగా కొనుగోలుదారులకు అమ్మకాలు చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సారంగపాణి,ఏఎస్ఓ గాయత్రి, ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల, ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇంచార్జ్ జి.కవితరాణి ఐసిఆర్పిలు పి. అనూష, రాంప్రసాద్, అర్చన తదితరులు పాల్గొన్నారు.

41వ డివిజన్లో రూ.5.45 కోట్ల అభివృద్ధి పనులు:
కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి

నెల్లూరు రూరల్ డిసెంబర్ 29, ప్రభాతవార్త : నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 41వ డివిజన్ మనుమసిద్ధి నగర్లో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో రూ.22 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత 41వ డివిజన్లో ఇప్పటికే రూ.5 కోట్ల 45 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.నెల్లూరు రూరల్ ప్రాంత అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ గారికి, యువ నేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ గారికి నెల్లూరు రూరల్ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి సంకల్పంతో ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, ప్రజల్లో నిత్యం ఉంటూ సేవలందిస్తున్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారికి ప్రజల ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉండాలని గిరిధర్ రెడ్డి ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో నగర మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, 41వ డివిజన్ కార్పొరేటర్ కువ్వాకొల్లు విజయలక్షి ్మ, 41వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు ఉచ్చూరు సురేష్తో పాటు టీడీపీ నాయకులు నాగేశ్వరరావు, ఈశ్వర్, పూల సుబ్రమణ్యం, రామకృష్ణ, కువ్వాకొల్లు బాబ్జి, వెంకటేశ్వర ఆచారి, కమలాకర్, సుతారం సురేష్, సతీష్, అద్దంకి కృష్ణ, కెపిఎన్ ప్రసాద్, బాలాజీ, సుధాకర్, ఫిరోజ్, బాణాల వెంకటేశ్వర్లు, పుచ్చా, గఫూర్, మస్తానయ్య, నరసింహ, చంద్రశేఖర్, గౌసియా, విజయలక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీచేసిన ఎమ్మెల్యే

కందుకూరు డిసెంబరు 29,ప్రభాతవార్త : కందుకూరు పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం ఆకస్మికంగా తనిఖీచేశారు.అధికారుల పనితీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.తొలుత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సందర్శించారు.ఆ కార్యాలయంలో నిబంధనలకు విరుద్ధంగా అదనపు సొమ్ము వసూలు చేయడం, అనదికార వ్యక్తులు కార్యాలయంలో ప్రవేశించడంపై ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. ఈ విషయాలు ప్రత్యక్షంగా పరోక్షంగా తెలుసుకున్న ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బందితో ప్రత్యేకంగా మాట్లాడారు.నిబందనలకు విరుద్ధంగా ఒక్క రూపాయి వసూలు చేసినా ఒప్పుకునేది లేదని హెచ్చరించారు. సచివాలయ సందర్శన: తదుపరి పట్టణంలోని 3వ వార్డు నల్లమల్లివారితోట సచివాలయాన్ని శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు. సిబ్బంది ఏ ఏ విధులకు వెళ్లారో అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందుతున్న సేవలు, పథకాల అమలు గురించి ఆరా తీశారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ కే.అనూషతో కలిసి బృందావనం ప్రాంతంలో వీధులు, డ్రైనేజీ కాలవలను పరిశీలించారు. వీధుల్లో చెత్తను ఏరోజుకారోజు తొలగించాలని అధికారులకు సూచించారు.ఖాళీ ప్లాట్లలో అపరిశుభ్ర వాతావరణాన్ని గమనించారు. ప్లాట్ల యజమానులతో మాట్లాడి పిచ్చి మొక్కలు తొలగించాలని కమిషనర్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో పాటు పార్టీ నాయకులు చనమాల శ్రీధర్, శ్యామ్, యన్.లక్ష్మణరావు ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఇథనాల్ ఫ్యాక్టరీ ప్రజలకు ముప్పు

నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 29, ప్రభాతవార్త : కిసాన్ సెజ్‌లో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటు కు ప్రభుత్వం అనుమతి ఇవ్వడానికి వ్యతిరేకంగా కలెక్టరేట్లో జిల్లా జడ్పి సీఈఒ శ్రీధర్ రెడ్డికు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వినతి పత్రం అందించారు. సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు నారపురెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఉద్య మిస్తామని, ఇథనాల్ పరిశ్రమ వల్ల పర్యావరణం దెబ్బతింటుందని, దుర్గంధ పూరిత వాసనలు, జ్వాలన శీల తగల ఆసిటాల్డిహైడ్ లాంటి కాలుష్య వాయువులు వల్ల ప్రమాదం ఉందని, క్యాన్సర్ లాంటి జబ్బుల ముప్పు ఉందని, నీటి కొరత వ్యవసాయానికి ఏర్పడుతుందని, ఆహారధాన్యాల ధరలు పెరుగుతాయని, యువతకు ఎలాంటి ఉపాధి ఈ కంపెనీ వలన లేదని తక్షణమే ఇలాంటి కాలుష్య మును వెదజల్లే కంపెనీలకు స్వస్తి పలకాలని సంజయ్ కోరారు. అడ్వకేట్ సుధీర్ మాట్లాడుతూ 2030 కల్లా 60 శాతం విద్యుత్ వాహనాలను వినియోగంలోకి తెస్తానన్న కూటమి ప్రభుత్వం పెట్రోల్ ఆధారిత పరిశ్రమలు ఎందుకు విస్తరిస్తుందో తెలియజేయాలని ముఖ్యమంత్రిని కోరారు. పచ్చని పొలాలను పాడు చేయద్దని వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను కిసాన్ సెజ్‌లో పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ, రాజస్థాన్ లాంటి రాష్ట్రాల నుండి తరిమేసిన ఈ పరిశ్రమలకు నెల్లూరులో గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ఎంతవరకు సబవని అన్నారు. కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ, 42 డివిజన్ ఇంచార్జ్ ఇర్ఫాన్, హాజీ హనీఫ్, నెహెమ్యా, అబిద్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో నేతాజీ వికాస్ విద్యార్థుల పథకాల పంట

విజయమూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త : చదువులోనే కాదు, క్రీడల్లోనూ తాము సాటి లేని వారమని స్థానిక నేతాజీ వికాస్ విద్యాసంస్థల విద్యార్థులు నిరూపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు స్కూల్ అసోసియేషన్(అపస్మా) నిర్వహించిన ప్రతిష్మాత్మక మనోహర్‌రెడ్డి స్పోర్ట్స్ మీట్ జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో నేతాజీ వికాస్ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనపరిచి పథకాలను కైవసం చేసుకున్నారు. ఎం.సాద్విక లాంగ్ జంప్‌లో ప్రథమ స్థానం, 200 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించి సత్తా చాటింది. వి.నిత్యశ్రీ 100 మీటర్ల పరుగు పందెంలో రెండవ స్థానం 200 మీటర్ల పరుగు పందెంలో మూడో స్థానంతో మెరిసింది. ఎస్‌కే అంజాద్ అలీ 400 మీటర్ల పరుగు పందెం, 100 మీటర్ల పరుగు పందెం రెండిట్లోనూ తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నాడు. క్రీడల్లో విజేతలైన విద్యార్థులను సోమవారం శ్రీ నేతాజీ వికాస్ విద్యాసంస్థల అధినేత కేవీ రత్నం ప్రధానోపాధ్యాయులు గురు స్వామి వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థుల మానసిక వికాసానికి శారీరకధారుడ్యానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. కేవలం విద్యార్థులను పాఠ్యపుస్తకాలికే పరిమితం చేయకుండా విద్యార్థుల్లో దాగిఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు తమ పాఠశాల నిరంతరం విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందిస్తుందని ఆయన తెలిపారు. జిల్లా స్థాయిలో పాఠశాల పేరును నిలబెట్టిన క్రీడాకారులకు అభినందలు తెలియజేశారు. భవిష్యత్తుఒ ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యూరియా కొరతలేదు మూడు వందలకే బస్తా

కావలి, డిసెంబర్ 29 ప్రభాతవార్త : యూరియా ఎటువంటి కొరతలేదు బస్తా ఒక్కటి రూ.300లకే డీలర్లు అమ్ముతున్నట్లు కావలి ఏడిఏ సిహెచ్.నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో సోమవారం మాట్లాడారు. కావలి మండలంలోని రైతులకు యూరియా సరిపోయినంత ఉందని ఎటువంటి కొరత లేదని బస్తా రూ.300లకే డీలర్లు అమ్ముతున్నారని తెలిపారు. యూరియా సరిపోయినంత ఉందని రైతులు డీలర్ వరద సొసైటీలలో పిఎసిఎస్ కేంద్రాలలో, రైతు సేవా కేంద్రాలలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని, కావల్సిన రైతులు యూరియా కార్డులు చూపించి తీసుకోవాల్సిందిగా తెలిపారు. ఎవరైనా డీలర్లు రైతులకు బస్తా ఒకటి రూ.300 కంటే ఎక్కువ రేటుకు అమ్మినచో తమకు తెలిపాలని అంతకంటే ఎక్కువుగా అమ్మినట్లయితే తగిన ఆదారాలు చూపిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కావలసినంత ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అధికారులు

విడవలూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త : ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా సమస్యల ప్రజా వేదిక పరిష్కార కార్యక్రమం ఎంపీడీవో నగేష్ కుమారి ఆధ్వర్యంలో జరిగింది.జిల్లా అధికారులు విడవలూరు మండల సమస్యలను వీడియో కాన్ఫరెన్స్ లోఅడి గితెలుసుకున్నారు. అదేవిధంగా తహశీల్దార్ కార్యాలయంలో కూడా గ్రీవెన్స్ డే నిర్వహించడంతో ప్రజల పలు సమస్యలపై అర్జీలు తహశీల్దార్ కె. చంద్రశేఖర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్నెంట్ వెంకటరమణమ్మ, పంచాయతీరాజ్ శాఖ ఏఈ శ్యామ్ సుందర్ రెడ్డి, ఈ ఓ పి ఆర్ డి మస్తాన్ ఖాన్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

జిల్లా స్థాయి మెగా స్పోర్ట్స్‌లో శాంతినికేతన్ హవా

అనంతసాగరం,డిసెంబరు29,ప్రభాతవార్త : ఈనెల 28న మనోహర్‌రెడ్డి మెమోరియల్‌ట్రస్ట్ అప్పుస్మా మెగా స్పోర్ట్స్ మీట్ జిల్లా స్థాయి పోటల్లో శాంతినికేతన్ విద్యార్థులు అద్భుతమైన విజయాలు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ గోలి ప్రభాకర్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ బాలికల 100మీటర్ల విభాగంలో ఎస్.కె.మాహీన్ ప్రథమ స్థానం, లాంగ్‌జంప్‌లో ఎల్.రాణి ప్రథమస్థానం, సీనియర్ బాలికల 200మీటర్ల విభాగంలో ఎస్.కె.మాహీన్ ప్రథమస్థానం, సీనియర్ బాలుర 100మీటర్ల పరుగుపందెంలో డి.కిరణ్ తృతీయస్థానం, సీనియర్ బాలుర విభాగంలో 400మీటర్ల పరుగుపందెంలో సి.హెచ్.సాయిరామ్ తృతీయస్థానం, జూనియర్ విభాగంలో లాంగ్‌జంప్‌లో డి.కృష్ణ ప్రథమస్థానం, జూనియర్ బాలుర విభాగంలో షాట్‌ఫుట్‌లో ఎన్.నర్సింహ తృతీయ స్థానం సాధించారు. వీరిని అప్పుస్మా రాష్ట్ర సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ నేతాజీ సుబ్బారెడ్డి, అప్పుస్మా జిల్లా అధ్యక్షుడు ఎన్.శ్రీధర్, అప్పుస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సి.హెచ్.వి.రమణారెడ్డి, జిల్లా స్పోర్ట్స్ చైర్మెన్ జి.ప్రభాకర్ అభినందించి బహుమతి ప్రధానం చేశారన్నారు. విజయం సాధించిందని శాంతినికేతన్ విద్యార్థులకు , పి.ఇ.టి మల్లిఖార్జునకు స్కూల్ కరస్పాండెంట్ గోలి ప్రభాకర్, డైరెక్టర్ పాపిశెట్టి నర్సింహులు అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆ మూడు మండలాలు నెల్లూరులోనే కురుగోండ్ల
నిరసన కారుల ను దీక్షి నుండి విరమింప చేసిన కురుగొండ్ల

కలువాయి డిసెంబర్ 29 ప్రభాతవార్త : కలువాయి ,రాపూరు,సైదాపురం మండలాలను యధావిధిగా నెల్లూరు జిల్లాలోనే కొనసాగుతాయంటు వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ స్పష్టం చేశారు. కలువాయి బస్టాండ్ కూడలి నందు గత 21 రోజుల నుండి జరుగుతున్న కలువాయి సేవ్ ఉద్యమకారులు రిలే నిరాహారదీక్షలో పాల్గొన్న వారిని కురుగొండ్ల టెంకాయినీళ్ళు ఇచ్చి విరమింప చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వెంకటగిరి నియోజకవర్గంలో మండలాల పునర్విభజన పూర్తిగా ప్రజల అభిప్రాయాల మేరకే జరిగిందని ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు మూడు మండలాలలోను నెల్లూరు జిల్లాలోనే వుంచడం ప్రజాభిష్టం దృష్టిలో ఉంచుకొని నిర్ణయం తీసుకున్నారని అన్నారు.ఈ విషయంపై జీర్ణించుకోలేని వ్యక్తులు బుదద చల్లా ప్రయత్నాలు చేస్తున్నారని ప్రజలు కల్లబొల్లి మాటలు నమ్మవద్దని అన్నారు. మండలాధ్యక్షులు రఘురామరెడ్డి మాట్లాడుతు మండలంలోని అన్ని వర్గాల వారు జెఏసిగా ఏర్పడి ఈ విజయానికి కారణం అయ్యారని ఈ సందర్భంగా తెలియజేశారు.అనంతరం కురుగొండ్లను గజమాలతో సత్కరించారు. స్వీట్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,జెఏసి నాయకులు, నిరసన కారులు మండల ప్రజలు పాల్గొన్నారు.

రీసర్వే పైన గ్రామ సభ

బిట్రగుంట డిసెంబర్ 29 ప్రభాతవార్త : బోగోలు మేజరు పంచాయితీలోని మరియు నాగులవరం రెవెన్యూ పరిధిలో భూముల రీ సర్వే ప్రారంభం అవుతున్నందున రీ సర్వే కార్యక్రమంనకు సంబంధించి బోగోలు పంచాయతీ కార్యాలయం ఆవరణలో సోమవారం గ్రామ సభ నిర్వహించారు. ఇందుకు సంబంధించి అవగాహన ర్యాలీ ని కూడా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తహశీల్దారు ఎస్ శ్రీనివాసులు రెడ్డి, మండల టిడిపి పార్టీ కన్వీనర్, మాలేపాటి నాగేశ్వర రావు నాగులవరం సహకార సంఘం చైర్మన్ చిలకపాటి వెంకటేశ్వర్లు జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నూకసాని శ్రీనివాసులు గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వే అధికారులు మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఆందోళన

నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 29, ప్రభాతవార్త : సింహాచలం లక్ష్మి నరసింహస్వామి ఆలయ భూములను పరిశ్రమకు కేటాయించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ విశ్వహిందూ పరిషత్ ఆందోళన చేసారు. సింహాచలం లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంకు చెందిన దేవదాయశాఖ ఆధీనంలో ఉన్న భూములను 575 ఎకరాలను పరిశ్రమల శాఖకు కేటాయించాలనిరాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం నిర్ణయించిందని ఇప్పటికే సింహాచలం ఆలయ భూములు ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయన్ని ఆరోపిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట నిరసన కు దిగ్గాయి విశ్వహిందు పరిషత్ శ్రేణులు ఇందులో భాగంగా సోమవారం నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విహెచ్‌పీ నాయకులు మాట్లాడుతు ఆలయ భూముల్లో ఇల్లు వ్యాపారం. క్లబ్లుతోపాటు చర్చిలు మసీదులు కూడా నిర్మాణం చేసుకున్నారని ఆరోపణలు చేశారు. ఇప్పటివరకు పాలించిన ప్రభుత్వాలు ఆలయ భూములను రక్షించడంలో విఫలం చెందాయని విమర్శలు చేశారు. పోయిన భూములే కాకుండా ప్రస్తుతం ఉన్న భూమిని కూడా అన్యాయకాంతం చేస్తే సహించేది లేదని విహెచ్పి నేతలు అప్పల శ్రీధర్ మోహన్ రావు లు హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ బీజేపీ నాయకులు మిడతల రమేష్, ఏవీ. రాజేంద్ర ప్రసాద్, జిల్లా కార్యదర్శి వీహెచ్ పీ పి. శశి కుమార్, ప్రాంత గోరక్షక్ ప్రముఖ్, కే. అన్నపూర్ణ రెడ్డి, విభాగ్ మాతృ శక్తి సంయోజక్, నున్న సురేష్ బాబూ, కే. పోలయ్య, వై. సురేష్, వీ. కృష్ణయ్య, సుభాషిణి, ధనలక్ష్మి, చిన్నా రామ్ ప్రజాపతి, నీలిశెట్టి లక్ష్మణ్ రావ్, తదితరులు పాల్గొన్నారు.

వైద్య వృత్తికి వన్నె తెచ్చిన డాక్టర్ ఇందిరమ్మ

కావలి, డిసెంబర్ 29 ప్రభాతవార్త : పేద ప్రజలకు వైద్య సేవలు అందించి వృత్తికి వన్నె తెచ్చిన వైద్యురాలు చెన్నారెడ్డి ఇందిరమ్మ అని లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి, ప్రజావైద్యులు డాక్టర్ పి.అంకిరెడ్డిలు పేర్కొన్నారు. డాక్టర్ ఇందిరమ్మ పార్థివ దేహాన్ని సోమవారం ముసునూరులోని వారి నివాసం నందు సందర్శించి నివాళులుర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూల్ మెడికల్ కళాశాలలో వైద్య విద్యను అభ్యసించి ప్రభుత్వ వైద్యురాలిగా వివిధ ప్రాంతాల్లో పనిచేసి పేద ప్రజల మన్ననలు పొందారన్నారు. ఆమె ఉద్యోగ విరమణ అయిన తదుపరి కూడా పేదలకు వైద్య సేవలు అందిస్తూ 82ఏళ్ళ వయసులో మృతి చెందడం జరిగిందన్నారు. ఆమె జీవితాంతం కావలి పరిసర ప్రాంతాల్లో వందలాది ఉచిత వైద్య శిబిరాల్లో పాలొగని వైద్యసేవలు అందించి పేద ప్రజల మన్ననలను పొందారన్నారు. కుటుంబ సభ్యులకు సంతాపం వ్యక్తం చేస్తూ ప్రగాడ సానుభూతిని తెలిపారు. డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు సంతాపం, డాక్టర్ చిన్నారెడ్డి ఇందిరమ్మ ఆకాల మృతి పట్ల కావలి మాజీ మునిసపల్ చైర్మెన్, ప్రజా వైద్యులు డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు సంతాపాన్ని తెలియజేసి వారి కుటుంబసభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలిపారు. ఇందిరమ్మ పేద ప్రజలకు చేసిన వైద్యసేవలను కొనియాడారు.

అక్రమ డ్రగ్స్ వినియోగం వాటి దుష్పలితాలపై అవగాహన

కావలి, డిసెంబర్ 29 ప్రభాతవార్త : కావలి డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల నందు విశాఖపట్నం రేంజ్ ఐజి జెట్టికి గోపీనాథ్ ఉత్తర్వుల మేరకు అడిషనల్ ఎస్పి జిబిఆర్ మదుసూదన్‌రావు ఆదేశాల మేరకు డిఎస్‌పి జి.బాలిరెడ్డి పర్యవేక్షణలో ఇసుకపల్లి మెరైన్ ఇన్స్‌పెక్టర్ సిహెచ్.వి.శేషయ్య ఆధ్వర్యంలో అక్రమ డ్రగ్స్ వినియోగం వాటి దుష్పలితాలపై సముద్ర తీర పరిరక్షణ గురించి మరియు కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ యొక్క విధులు, బాధ్యతలు గురించి సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు, ప్రిన్సిపాల్ వ

టిప్పర్ ఢీకొని ఐదేళ్ల బాలుడు మృతి

సైదాపురం, డిసెంబర్ 29, ప్రభాతవార్త మండల కేంద్రమైన సైదాపురంలో టిప్పర్ ఢీకొని ఐదేళ్ల బాలుడు మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. రాపూరు మండలంలోని పులిగిలపాడు గ్రామ సమీపంలో ఉన్న పీఎల్ఆర్ క్రషర్ నుంచి కంకర లోడ్‌తో సైదాపురం మీదుగా గూడూరుకు వస్తున్న టిప్పర్ సైదాపురం కేంద్రంలోని గిరిజన కాలనీ నందు ఆదినారాయణ, సుష్మ దంపతుల కుమారుడు దీక్షష్(5) అనే బాలుడు రోడ్డు మీదకు వస్తుండగా అదుపు తప్పి ఢీకొంది. ఈ ప్రమాదంలో దీక్షష్‌పై టిప్పర్ దూసుకెళ్లడంతో పొట్టలో పేగులు బయటకు రావడంతో ఆ ప్రాంత మంతా భయానక వాతావరణం చోటుచేసుకుంది. దీంతో బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని టిప్పర్ డ్రైవర్ మునిప్రసాద్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం బాలుడిని గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఎస్సై కాంతి కుమార్ తెలిపారు.

కావలి జోన్ క్రికెట్ టోర్నమెంటు ప్రారంభం

కావలి, డిసెంబర్ 29 ప్రభాతవార్త : విక్రమ సింహపురి యూనివర్శిటి కాలేజ్ కావలి నందు సోమవారం వివిఎస్‌యు కా వలి జోన్ క్రికెట్ టోర్నమెంటు ప్రారంభించడం జరిగింది. ఈ టోర్నమెంట్‌లో ఆరు టీములు పాల్గొనడం జరిగింది. ఈ టోర్నమెంటుకు ముఖ్య అతిధిగా కళా శాల ప్రిన్సిపాల్ ప్రొపెసర్ చిలుమూరు శ్రీనివాసరావు పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకొని మాట్లాడుతూ క్రింది స్తాయి నుంచి అటలాడుతూ ఉంటేనే అత్యున్నత స్థాయికి ఎదు గుతారని తెలిపారు. టోర్నమెంటు అబ్జర్వర్ డాక్టర్ పి.ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ గెలుపు ఓటములను సమా నంగా స్వీకరించాలని తెలిపారు. సోమవారం నిర్వహించినటువంటి క్రికెట్ మ్యాచ్‌లో కావలి జవహర్‌భారతి కళాశాల జట్టు, శ్రీసాయికళాశాల జట్టు తలపడగా ముందుగా బ్యాటింగ్ చేసిన జవహర్ భారతి జట్టు 15ఓవర్లకి 92పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన శ్రీసాయి కళాశాల జట్టు 86పరుగులు చేసి 6 రన్స్ తేడాతో జవహర్‌భారతి కళాశాల జట్టు విజయం సాధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ చేవూరు మణికంఠ, వాయిల శ్రీనివాసులు, తిరుపాలు వివిధ కళాశాలల క్రీడాకారులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంపీపీగా ఆనంగి బాధ్యతలు

వింజమూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త వింజమూరు మండల పరిషత్ నూతన ఇన్‌ఛార్జి అధ్యక్షులుగా ఆనంగి రమణయ్య సోమవారం బాధ్యతలను స్వీకరించారు. వింజమూరు ఎంపీపీ ఇనగలూరి మోహన్‌రెడ్డిని తొలగిస్తూ రాష్ట్ర పంచాయతీ రాజ్ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆదేశాలు ఇచ్చారు. ఆ ఆదేశాల మేరకు జిల్లా పరిపాలన అధికారి ఆనంగి రమణయ్యను ఇన్‌చార్జి మండల అధ్యక్షుడిగా నియమించారు. అందులో భాగంగా సోమవారం ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఆనంగి రమణయ్యకు బాధ్యతలను అందజేశారు. ఆనంగి రమణయ్య సహచర ఎంపీటీసీలతో ఆత్మీయులతో, పలువురు రాజకీయ నేతలతో కలిస ఇన్‌చార్జి ఎంపీపీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కాకర్ల సురేషన సహాయ సహకారాలతో సభ్యుల ఆమోదంతో అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం ఆయనను పూలమాలలు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి, ఎంపీటీసీలు వనిపెంట హైమావతి, కాటం ప్రసన్న, బసిరెడ్డి సుమలత, సాదం మౌనిక, ఉంటా రత్తమ్మ, యాకసిరి భవాని, పల్లా పురుషోత్తం, గవ్వల మల్లిఖార్జున, వింజమూరు టీడీపీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, మంచాల శ్రీనివాస్ నాయుడు, పట్టణ అధ్యక్షులు గురజాల గోపి నాయుడు, కర్ణం శ్రీనివాస నాయుడు, కోడూరు నాగిరెడ్డి, దుద్దుగుంట శ్రీనివాస్‌రెడ్డి, ఆనంగి శ్రీనివాసులు, ఆనంగి కృష్ణయ్య, ఆనంగి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు నెల్లూరు జిల్లాలోనే రాపూరు
..సహకరించిన నేతలకు మండల వాసుల ధన్యవాదాలు

రాపూరు,డిసెంబరు29ప్రభాతవార్త

గత నెల రోజులుగా రాపూరు మం డలం తిరుపతి జిల్లాకు వెలుతుందా, లేక ప్రస్తుతం వున్న విదంగా యదా తధంగా నెల్లూరు జిల్లాలో వుంటుందా అన్న ఆందోళనలో వున్న రాపూరు మండల ప్రజలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముక్కోటి పర్వ దినం ముందురోజు రాపూరు మండలం తిరిగి నెల్లూరులోనే వుంటు న్న ట్లు క్యాబినేట్ సమావేశంలో ప్రక టించడంతో రాపూరు వాసులకు ఒక్క రోజు ముందుగానే ముక్కోటి ఏకాదశి పర్వదినం వచ్చినట్లుగా ఆనందపడుతున్నారు. రాపూరు మండలాన్ని తిరుపతి జిల్లాలో కలుపుతున్నట్లు ప్రభుత్వం డ్రాఫ్ట్ నోటిపికేషన్ ఇచ్చినప్పటి నుండి రాపూరు మండలంలోని ప్రజలలో ఆందోళన నెలకోంది. దీంతో గత కొద్ది రోజులుగా మండలాన్ని నెల్లూరులోనే వుంచాలంటూ ధర్నాలు, ర్యాలీలు, బంద్ నిర్వహంచడంతో పాటు రిలే దీక్షలు నిర్వహిస్తున్నారు. ఇందులో బాగంగా మండలంలోని ప్రజలు జాయింట్ ఏక్షన్ కమిటీగా ఏర్పాడి పోరాటాలకు దిగారు. వీరికి మద్దతుగా పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, వారి సోదరుడు రాపూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షుడు చెన్ను అశోక్ రెడ్డిలు తోడవ్వడంతో ఉద్యమం ఊపందుకుంది. ఇందులో బాగంగా తోలిగా వీరు వెంకటగిరి ఎమ్మేల్యే కురుగోండ్ల రామకృష్ణను కలసి తమ మండలాన్ని నెల్లూరులోనే వుంచేవిధంగా చూడాలని కోరడం జరిగింది. ఇందుకు స్పందించిన ఆయన అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలసి నియోజకవర్గంలో ప్రజల అభిప్రాయాన్ని గౌరవించి వారి కోరిక మేరకు వారిని నెల్లూరు జిల్లాలోనే వుంచాలని వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సైతం రాపూరు, కలువాయి, సైదాపురం మండలలను నెల్లూరు జిల్లాలోనే వుంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సర్వేపల్లి ఎమ్మేల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కూడా రాపూరు,కలువాయి, సైదాపురం మండలాలను తిరుపతి జిల్లాలో కలుపుతూ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వచ్చిన రోజు నుండి ఈ మూడు మండలాలను నెల్లూరులోనే కోనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి సైతం రాపూరు జెఏసి నిర్వహిస్తున్న దీక్షలలో పాల్గోని వారికి సంఫీభావం తెలిపి రాపూరు,కలువాయి, సైదాపురం మండలాలను నెల్లూరులోనే వుంచాలని కోరారు. భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మిడతల రమేష్, వెంకటగిరి నియోజకవర్గ బిజేపి కన్వినర్ ఎస్.ఎస్.ఆర్ నాయుడు సైతం ఈ మూడు మండలాలను నెల్లూరులోనే వుంచాలని జిల్లా కలెక్టర్ హిమన్షు శుక్లతో పాటు, భారతమాజీ ఉప రాష్టపతిముప్పవరపు వెంకయ్య నాయుడుకు వినతి పత్రాలను సమర్పించారు. దీనికి తోడు రాపూరు మండలంలోని బిజేపి. జనసేన నాయకులు, యంఆర్‌పిఎస్ నాయుకులు ,పలు ఉద్యోగసంఘాలు, వ్యాపార సంఘాలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ అషోసియేషన్, వివిధ సంఘాల నాయకులు ఈ ఉద్యమానికి మద్దతు తెలుపుతూ నెల్లూరులోనే వుంచాలంటూ పెద్ద ఎత్తున ఉద్యమించారు. దీంతో ప్రజల ఆవేదనను అర్థం చేసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం జరిగిన క్యాబినేట్‌లో రాపూరు,కలువాయి, సైదాపురం మండలాలను నెల్లూరులోనే కోనసాగించాలని నిర్ణయించారు. దీంతో రాపూరు మండలంలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. తమ ఉద్యమానికి మద్దతు తెలిపిన వెంకటగిరి ఎమ్మేల్యే కురుగోండ్ల రామకృష్ణకు, రాష్ట దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి, సర్వేపల్లి ఎమ్మేల్యే కురుగోండ్ల రామకృష్ణకు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డికి, పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డికి, మండల తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షుడు చెన్ను అశోక్‌రెడ్డికి మండల ప్రజలు ప్రత్యేకదన్యవాదాలు తెలుపుతున్నారు. వీరితో పాటు ఉద్యమానికి ముందుండినడిపించిన రాపూరుజాయింట్ ఏక్షన్‌కమిటీ సభ్యులకువారు పేరుపేరునాధన్యవదాలు తెలుపుతున్నారు.

నేడు గంగవరంలో 3వ గ్రామసభ



కోవూరు, డిసెంబరు 28ప్రభాతవార్త : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, ఇతర సమస్యల శాశ్వత పరిష్కారం కోఒరకు డిసెంబర్ నెలలో ఒక గ్రామం నాలుగు పర్యాయాలు సందర్శించాలని ఆదేశాలు ఇచ్చారని, ఈ మేరకు మంగళవారం కోవూరు మండలం గంగవరం గ్రామంలో గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కోవూరు మండలంలో తొలి విడతగా గంగవరం గ్రామం ఎంపిక చేసుకోవడం జరిగిందని, ఆ గ్రామంలో ఉన్న రెవెన్యూకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే వాటిని సంబంధిత రైతుల ద్వారా దరఖాస్తులు స్వీకరించి వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇందుకు గానూ గ్రామంలో ఉన్న రైతులు రెవెన్యూ పరమైన సమస్యలు ఏమైనా ఉంటే దరఖాస్తులతో గ్రామసభకు వస్తే వాటిని పరిశీలించి తగు పరిష్కారం చూపుతామన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అనధికార డ్రైవ్ కాలువ నిర్మాణాన్ని పరిశీలించిన కమిషనర్

నెల్లూరు కార్పొరేషన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త : నెల్లూరు నగరపాలక సంస్థ కమీషనర్ వైఓ నందన్ పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా సోమవారం స్తానిక మినీ బైపాస్‌రోడ్డు ప్రధాన మార్గంలోని వసంతోపు ప్రాంతంలో పర్యటించారు.స్థానికంగా ప్రధాన మార్గంలో నిర్మాణం అవుతున్న ఓ భవనానికి సంబంధించి అనధికార డ్రైన్ కాలువ నిర్మాణాన్ని కమిషనర్‌పరిశీలించారు. ఇంజనీరింగ్ విభాగం అధికారులతో వివరాలను అడిగి తెలుసుకొన్నారు. అనధికార డ్రైన్ కాలువకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యల గురించి వారికి సూచించారు. నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ మేయర్‌చే ఏపి హంస నెల్లూరు సిటీ టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ

నెల్లూరు కార్పొరేషన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త : ఏపి హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్‌రావు, జిల్లా సెక్రటరీ కమల్‌కిరణ్‌లు ఉద్యోగులతో పాటు ఘనంగా నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ ఇన్‌చార్జ్ మేయర్ పోలుబోయిన రూప్‌కుమార్ యాదవ్‌ను సత్కరించి ఆయన చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్టేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ నెల్లూరు సిటీ టేబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ఏ ఒక్క ఉద్యోగికి ఇబ్బంది జరిగినా స్వయంగా రావచ్చు అని మంచిగా సేవలందించే ఉద్యోగులకు అండబా ఉంటామని తెలిపారు. ఏపి హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్‌రావు మాట్లాడుతూ అందరితో ఆత్మీయంగా ఉంటూ సమస్యలపై స్పందిస్తూ ఉద్యోగులకు అండగా నిలబడుతూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ఉంటే రూప్‌కుమార్‌యాదవ్ ఇన్‌చార్జ్ మేయర్ కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. టేబుల్ క్యాలెంటర్స్‌కు సహకరించిన ఇందిరా డెంటల్ అధినేత డాక్టర్ వివేకానందరెడ్డికి దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపి హంస గౌరవ సలహాదారులు ఆరవ పరిమళ, జిల్లా అసోసియేట్ ప్రెసిడెట్ నారాయణరాజు, జిల్లా పబ్లిసిటి సెక్రటరీ మజ్దుర్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ మురళీకృష్ణ, జిల్లా జాయింట్ సెక్రటరీ ఉష, సిటీ అధ్యక్షులు ఎండి గౌస్‌బాషా, సిటి సెక్రటరీ మంజరి,సిటీ వైస్ ప్రెసిడెంట్స్ వెంకటశేషయ్య, ఉదయ్‌కిరణ్, పబ్లిసిటి సెక్రటరీ సోమనాథ్, మహిళా వింగ్ సెక్రటరీ విందవ్యవల్లి, కోవూరు తాలూకా ప్రెసిడెట్ ఉమా టీచర్స్ అసోసియేషన్ నాయకులు కల్పం రమేష్, జువ్వగుంట శివయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ భవన్‌లో జరిగిన డయల్ యువర్ ఎస్ఈ
జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ కే.రాఘవేంద్ర

నెల్లూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త -వైద్యం విద్యుత్ భవన్‌లో జరిగిన డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమానికి 6 ఫిర్యాదులు అందాయని జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ కే.రాఘవేంద్ర తెలిపారు. అన్ని డివిజన్‌ల నుండి 6 ఫిర్యాదులు అందాయని ముఖ్యంగా వ్యవసాయ సర్వీసులు, సోలార్ విద్యుత్ వెండర్స్, లోఓల్టేజి, గృహ సర్వీస్ కు ట్రైటిల్ ట్రాన్స్‌ఫర్(పేరు మార్చుకోవడం) తదితర ఫిర్యాదులు అందాయని తెలిపారు. 6 ఫిర్యాదులను సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్స్‌కు వెంటనే ఫోన్ చేసి తెలపడం జరిగిందని, వాటిని పూర్తి చేసి వెంటనే తెలపాలని తెలియజేశారు. ఈ సందర్భంగా వినియోగదారులకు తెలియజేయడం ఏమనగా వినియోగదారులు సకాలం లో మీ కరెంట్ బిల్లును చెల్లించినయెడల మీకు చాలా లాభాలు ఉన్నాయని, మీకు కరెంటు బిల్లు ఇచ్చిన 14 రోజుల లోపల కట్టితే మీకు సర్ ఛార్జ్ పడదని, 30 రోజులు లోపల చెల్లిస్తే సర్ చార్జి పడదని, 30 రోజులు దాటితే సర్ చార్జి, పెనాల్టీ రెండు పడతాయని తెలిపారు. వినియోగదారులు సకాలంలో మీ బిల్లు లను చెల్లించాలంటే డిజిటల్ పేమెంట్ అలవాటు చేసుకోవాలని ఇది చాలా సులువుగా ఇంటి నుండే మీరు చెల్లించవచ్చని తెలిపారు. ఈ డయల్ యువర్ ఎస్ఈ ప్రతి సోమవారం జరుగుతుందని వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని వారి సమస్యను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టౌన్ ఎం.శ్రీధ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మునింద్ర, అసిస్టెంట్ ఇంజనీర్స్ నరసింహారావు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ మేయర్ రూప్‌కుమార్ ను సత్కరించిన వైఈఎస్ నాయకులు

నెల్లూరు,డిసెంబరు29 ప్రభాతవార్త- విద్య ఇటీవల నూతనంగా నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ ఇన్‌చార్జ్ మేయర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన పి.రూప్‌కుమార్ యాదవ్‌ను సోమవారం నగరంలోని స్థానిక జేమ్స్‌గార్డెన్‌లోని ఆయన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ యాదవ ఎంప్లాయిస్ సొసైటీ(వైఈఎస్) నాయకులు మర్యాధపూర్వకంగా కలుసకున్నారు. ఈ సంద ర్భంగా వైఈఎస్ వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు డి.వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు ఎన్ రవీంద్రలు రూప్ కుమా ర్‌ను శాలువాలు కప్పి, ఫుజమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం భారీ కేక్‌ను కట్ చేయించి వారి ఆనందాన్ని చాటుకున్నారు.మాట్లాడుతు యాదవులు అన్నీరంగాల్లో రాణించాలనికోరారు. అన్నీ రంగాల్లోని యాదవులను ఏకం చేసేందుకు తాము ఈ వెఈఎస్ ను స్థాపించటం జరిగిందన్నారు. అలాగే వైఈఎస్ ఆధ్వర్యవంలో యాదవులకు విద్య, వైద్యం,వంటి వాటిని అందించేందుకు అనేక కార్యక్రమాలు కూడా చేశామన్నారు. ప్రస్తుతం రూప్‌కుమాకర్ యాదవ్ ఇన్‌చార్జ్ మే యర్‌గా బాధ్యతలు స్వీకరించటం సంతోషంగా ఉందని, రానున్న రోజుల్లో ఆయన మరిన్ని ఉన్నత శిఖ రాలకు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, జానకిరామ్, కోటేశ్వరరావు, సురేష్,మురళీ,నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు,జగదీష్, గురుప్రసాద్, ఆంజనేయులు, శంకరయ్య,లతోపాటూ యాదవ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కంచర్ల కృతజ్ఞత

వింజమూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త వింజమూరు మండలం కిస్తీపురం గ్రామానికి చెందిన కంచర్ల శ్రీనివాసులు, నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ సెక్రటరీగా నియమితులైన సందర్భంగా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అధ్యక్షతన సోమవారం జరిగిన ఉత్తమ కార్యకర్తల సమావేశంలో మండల తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి కంచర్ల శ్రీనివాసులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను శాలువా పూలమాలతో సత్కరిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేష్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని తెలిపారు. పదవులు పొందిన వారు పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తూ స్థానిక నేతలతో కార్యకర్తలతో మమేకమై పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, ఇతర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన ఏగూరి

కావలి, డిసెంబర్ 29 ప్రభాతవార్త : కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆశీస్సులతో నెల్లూరు పార్ల మెంటు టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమితులైన ఏగూరి చంద్రశేఖర్ సోమవారం ఎమ్మెల్యే నివాసంలో ఆయ నను మర్యాద పూర్వకంగా కలసి దుశ్శా లువాలతో ఘనంగా సత్కరించి ఒకరి కొకరు స్వీట్లు తినిపించుకుని సంతోషం వ్యక్తం చేశారు. ఏగూరి చంద్రశేఖర్ మాట్లాడారు. తనపైనమ్మకం ఉంచి రెండవ కూడా బాధ్యతలు అప్పగించినందుకు ఎమ్మెల్యేకి టిడిపి జిల్లా అధ్యక్షులు బీద రవి చంద్రకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం అందరి సహకారంతో శక్తివంచన లేకుండాకృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యేమాట్లాడుతూ పార్టీ కోసం అంకిత భావంతో పనిచేసే నాయకులకు సముచిత గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. టిడిపి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళే దిశగా ప్రతి కార్యకర్త శ్రమించాలన్నారు. ఏగూరిజగన్,టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత టీడీపీ నాయకులదే

- నోరు పారేసుకుంటున్న వారికి ఘాటుగా సమాధానం చెప్పే బాధ్యత కూడా నూతన కమిటీదే
- దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది
- తిరుపతి పార్లమెంటు తెలుగుదేశం పార్టీ నూతన కమిటీ బాధ్యతలు స్వీకరణ సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి
- నూతన అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్‌రెడ్డితో పాటు కమిటీలోని ప్రతినిధులందరిని అభినందించిన సోమిరెడ్డి
- తిరుపతిలో మీడియాతో సోమిరెడ్డి కామెంట్స్

నెల్లూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త -వైద్యం నాలుగు సార్లు ఎంపీగా గెలిచి రెండు సార్లు కేంద్ర మంత్రిగా వ్యవ హరించిన ఎంతో అనుభవజ్ఞురాలైన పనబాక లక్ష్మి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలిగా, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేఒట్టడం సంతోషదాయకం. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పుణ్యక్షేత్రం కలిగిన తిరుపతి పార్లమెంటు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వ్యవహరించే అవకాశం రావడం నిజంగా అదృష్టం. పనబాక లక్ష్మి టీడీపీ సభ్యురాలిగా శ్రీవారి సేవలోను ఉన్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు జిల్లా కమిటీలో ఉన్న ప్రతి ఒక్కరికి అభినందనలు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అన్ని కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత నూతన కమిటీపై ఉంది. అర్థంపర్థం లేని మాటలతో నోరు పారేసుకునే వారికి గుణపాఠం చెప్పే బాధ్యత కూడా పార్టీ కమిటిదే. 45 ఏళ్లుగా రాజకీయాల్లో ఉంటున్న మేము ప్రత్యర్థులెవరైనా రాజకీయంగా ఆరోపణలు చేస్తే తాటతీసి వదిలిపెట్టేవాళ్లం. రాజకీయ ప్రత్యర్థుల విమర్శలు, ఆరోపణలకు ఘాటుగా సమాధానం చెప్పడంతో పాటు వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా రూ.4వేలు, రూ.6వేలు రూ.15వేలు పింఛన్లు ఇస్తున్నది ఏపీలోనే. ఏపీలో పింఛన్ల కోసం ఏడాదికి రూ.33వేల కోట్లు ఖర్చు పెడుతున్నాం. రూ.8వేల కోట్లతో తెలంగాణ రెండో స్థానంలో ఉండగా, దేశంలోని పెద్దపెద్ద రాష్ట్రాలన్నీ పింఛన్ల కోసం రూ.3వేల కోట్లు, రూ.2వేల కోట్లు మాత్రమే ఖర్చు పెడుతున్నాయి. చరిత్రలో నిలిచిపోయేలా సంక్షేమ పథకాల అమలులోనే కూటమి ప్రభుత్వం దేశంలోనే ముందుంది. వైసీపీ పాలనలో జగన్‌రెడ్డి కీలక శాఖలను మూసివేయడంతో పాటు మరికొన్ని శాఖలను నిర్వీర్యం చేసి తప్పు చేశారు. వ్యవసాయ, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బి శాఖలను మూతేసి తాను చేసేదే సంక్షేమమనే ధోరణిలో ఉన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వానికి మించి సంక్షేమ పథకాలను చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారు. అట్లని రోడ్లు వేయకుండా మానేయలేదు. వ్యవసాయశాఖ పథకాలను మూలనపెట్టలేదు. కూటమి ప్రభుత్వం ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా నిరంతరం పని చేస్తుంటే జగన్‌రెడ్డి అండ్ బ్యాచ్ నిరంతరం దుమ్మెత్తిపోయడమే పనిగా పెట్టుకున్నారు. దొంగ సాక్షి కూడా ్రతి అంశాన్నీ చిలువలు పలువలు చేసి అసత్య వార్తలను వండి వారుస్తోంది. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని జనాల్లోకి తీసుకెళ్లడంలో ప్రజా ప్రతినిధులతో పాటు టీడీపీ నాయకులు, జిల్లా, మండల కమిటీల్లోని నేతలు కీలక పాత్ర పోషించాలి.

ఎన్‌టీవీ రాజశేఖర్ పార్థివదేహానికి ప్రసన్న నివాళులు

కోవూరు, డిసెంబరు29 ప్రభాతవార్త :

కోవూరు నియోజకవర్గ ఎన్‌టీవీ రిపోర్టర్ కె. రాజశేఖర్ సోమవారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతి చెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి కోవూరులోని శ్రీరామ్‌నగర్‌లోని ఆయన నివాసానికి వెళ్లి రాజశేఖర్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ కార్యదర్శి వీరి చలపతిరావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి మల్లికార్జునరెడ్డి, యాక్టివ్ జిల్లా కార్యదర్శి నలుబోలు సుబ్బారెడ్డి, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు శివుని నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, పార్టీ అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు కలువబాల శంకర్‌రెడ్డి, గోపిరెడ్డి భాస్కర్‌రెడ్డి, గాజుల మల్లికార్జున వేమారెడ్డి శివకుమార్‌రెడ్డి, జానా వెంకటేశ్వర్లు గౌడ్, వెంకటరమణారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, రవి తదితరులు ఉన్నారు.

ఎట్టకేలకు దుంపల కాలువకు మోక్షం

కోవూరు, డిసెంబరు29 ప్రభాతవార్త

:కోవూరులోని ప్రధాన డ్రైన్ అయిన దుంపల